SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS

రోజ్‌బ్రాండ్ చికోరి
ఎల్లప్పుడు వాడండి.

ఆంధ్రపత్రిక

302136

Regd. No H. 506 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 52, సంచిక 151

విజయవాడ, గురువారం 2-9-1965 THE ANDHRA PATRIKA MORNING 6 పుటలు 8 పైసలు

చాంబ్ రంగంలో పాక్ సైన్యాలపై భారత విమానాల అగ్నివర్షం

సాయుధ బలంతో ముందుకు రాప్రయత్నించిన శత్రువుపై దెబ్బ: 10 టాంకులు ధ్వంసం

28 విమానాలు ఈ దాడిలో పాల్గొన్నట్లు అధికారి వెల్లడి: పోరాటంలో కొత్తఘట్టం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 1:

చాంబ్ రంగంలోని భారత భూభాగంలోకి చొచ్చుకొని వచ్చిన పాకిస్తాన్ సాయుధశకటాలపై భారతవైమానిక దళానికి చెందిన విమానాలు అగ్నివర్షం కురిపించినవని అధికార ప్రతినిధి చెప్పారు.

ఈ సంఘటనలో ఏది పాకిస్తాన్ టాంకులు ధ్వంసమైనవని పెక్కు సాయుధ శకటాలు, శతఘ్నులు దెబ్బతిన్నవని ఆయన తెలిపారు

భారత వైమానికదళానికి చెందిన 28 విమానాలు ఈ దర్యాలో పాల్గొన్నట్టు ఆయన చెప్పారు.

అధికారప్రతినిధి ఒకరు నేటి సాయంకాలం ఇక్కడొక ప్రకటన చేస్తూ, చాంబ్‌రంగంలోని మన స్థావరాలపై నేటి తెల్లవారుఝామున పాకిస్తానీ సైనికదళాలు భారీఎత్తున కాల్పులు జరిపినట్టు తెలిపారు.

పాకిస్తానీ సైనికదళాలు టాంకులతో భారత్ భూభాగంలోకి చొచ్చుకొని వచ్చి, ఈ ప్రాంతంలో మన స్థావరాలపై దాడి జరుపుతున్నవని, మన సైనికులు శత్రువును సమర్థంగా ఎదుర్కొంటున్నారని ఆయన చెప్పారు. పాకిస్తానీ టాంకులలో మూడు బాగా దెబ్బతిన్నవి.

పాక్ సేనదాడి తీవ్రపోరాటం

గట్టిగా ఎదుర్కొగలమని శాస్త్రి హామీ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 1:

చాంబ్ రంగంలో పాకిస్థాన్ సైన్యం దాడి ప్రారంభించిందని, దానిని భారతరక్షణ దళాలు సమర్థంగా ప్రతిఘటిందగలవని ప్రధాని శ్రీలాల్ బహదూర్ శాస్త్రి అన్నారు

కాశ్మీరులో సంఘటనల గురించి ప్రధాని శ్రీ శాస్త్రి పత్రికా సమావేశంలో ప్రసంగిస్తూ, యిప్పటికీ ఆ రంగంలో యుద్ధం జరుగుతూనే వున్నదని చెప్పారు. పాకిస్తానీయులు అక్కడ పెద్దసంఖ్యలో దాడిచేశారు. ఇది పాక్‌సైన్యాల దాడి. దానిని మనం ఎదుర్కొనగలమని శ్రీ శాస్త్రి అన్నారు.

—:o:—

యూరి రంగంలో మరో 4 చౌకీలు కైవసం

ముజఫరాబాద్ రోడ్ వెంబడిన అనేక కీలకస్థానాలు కూడా ఆక్రమణ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 1:

యూరి పూంచ్ రంగంలో పాకిస్తానీ దుండగులను ఏరివేసే కార్యక్రమంలో భారత రక్షణ దళాలు హాజీ పీర్ కనుమకు తూర్పుగా యింకి, థక్కార్ లుండా, కెముడిగలి అనే మరి నాలుగు చౌకీలను వశం చేసుకున్నవి

నిన్న తిత్వాల్‌రంగంలో కూడా భారత సేనలు ఆశ్చర్యకరమైన విజయాన్ని సాధించినవి. వారు యుద్ధవిరమణ శ్రేణివద్ద తమ స్థావరాలను పటిష్టం చేసుకొని, యుద్ధతంత్రానికి అనుకూలమైన పెక్కుప్రదేశాలు ఆక్రమించుకున్నారు.

కిషన్, గంగానది పొడవునా ముజఫర్ బాద్—కెక్ మధ్య పాకిస్తానీ దుండగుల అతిక్రమణకు ఉపయోగపడుతున్న కీలక మార్గాన్ని మూసివేయడానికి ఇది ఉపయోగపడుతుంది.

భారత భద్రతాదళాల కార్యకలాపాలు పూర్తిగా మన రక్షణకు సంబంధించినవేనని, పాకిస్తాన్ దుండగులు అక్రమంగా చొచ్చుకొని వచ్చే మార్గాలను వీరు మూసివేసి, వారి దురాక్రమణను నిరోధించడానికి ఉద్దేశించినదని రక్షణశాఖ ప్రతినిధి ఒకరు నేడు పునరుద్ఘాటించారు.

తిత్వాల్‌రంగంలో భారతీయ దళాలు ఆక్రమించుకొన్న అనుకూల ప్రాంతాలు ఉత్తరరంగం పాక్ దుండగులకు సహాయంగా పాకిస్తానీదళాలు రావడానికి ఉపయోగిస్తున్న రహదారిలో కలవు.

యూరి—పూంచ్ రంగంలో పాక్ దుండగులను ఏరివేసే కార్యక్రమంలో భారతసేనలు పెద్దఎత్తున ఆయుధాలు, మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్నట్టు తెలుస్తున్నది.

యూరి—పూంచ్ ప్రాంతంలో రెండు చౌకీలవద్ద బలాయనం చిత్రగిస్తూ, తమ సన్నద్ధులకు విప్పుపెట్టి మరీ పారిపోయినట్టు తెలియవచ్చింది.

యుద్ధవిరమణశ్రేణి పొడవునా అన్ని రంగాలలో ఉభయపక్షాల మధ్య కాల్పులు కొనసాగుతున్నవి.

మెంధార్, రజౌరి, గురియాస్ రంగాలలో ఆగస్టు 29, 30 తేదీలలో పాక్ కాల్పులకు భారత సేన ఎదురుకాల్పులు జరపగా, కొందరు పాకిస్తానీ సైనికులు మరణించడం, క్షతగాత్రులు కావడం జరిగింది. పాకిస్తానీలకు చెందిన కొన్ని జీప్‌లు, డజను బంకర్లు ధ్వంసమైనవి.

భారత భద్రతాదళాలు పాకిస్తాన్ దుండగుల మధ్య చిన్న చిన్న సంఘర్షణలు జరిగినట్టు తెలుస్తున్నది. మెంధార్‌రంగంలో యుద్ధవిరమణశ్రేణి దాటడానికి దుష్టిస్తున్న కొందరు పాక్ దుండగులను పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోకి తరిమికొట్టిన సంఘటనలో ఇద్దరు పాక్ దుండగులు హతులైనారు. మిగిలినవారు పారిపోయారు.

కాశ్మీర్‌లోయలో మన భద్రతా దళాలు పాక్‌దుండగుల గుంపుపై కాల్పులు జరపగా ఒకడు మరణించాడు. మరొకడు మరణపాకిలో సహా పట్టుబడ్డాడు. కాశ్మీర్ లోయలో మరొక చోట ఒక ఆటోమాటిక్ రైఫిల్ వశమయింది.

హాజీపీర్ కనుమ భారతవశం: పాక్ ప్రతినిధి ఒప్పుకోలు

రావల్పిండి, సెప్టెంబర్ 1: హాజీపీర్ కనుమ భారతసేనల వశమైనట్టు పాకిస్తాన్ ప్రభుత్వ ప్రతినిధి నేడు అంగీకరించారు.

భారతసేనలు అపారంగా యుద్ధరంగంలో పురికడంతో వారి ధాటికి తట్టుకొనలేక తమ సేనలు ఈ కనుమ విడిచిపెట్టినట్లు ఆయన చెప్పారు.

హాజీపీర్ కనుమ భారతసేనల వశమైనట్టు పాకిస్తాన్ అంగీకరించడం ఇదే ప్రథమం. గత రెండురోజులుగా ఢిల్లీనుంచి అధికార వర్గాలు ఎన్ని ప్రసారాలు చేసినప్పటికీ, హాజీపీర్ కనుమ భారతవశమైన విషయాన్ని పాక్ ప్రభుత్వం ఖండించింది.

త్రిభాషా సూత్రానికి శాసన ప్రతిపత్తి వుండాలి

శ్రీ జగ్‌జీవన్‌రామ్ సూచన: అధికారభాషపై కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ కార్యవర్గం చర్చ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 1

అధికారభాషా తీర్మానంలోని ప్రధానాంశాలకు శాసన ప్రతిపత్తి కల్పించాలని నేడు కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ కార్యవర్గ సమావేశంలో సభ్యులు గట్టిగా కోరారు

ఇంగ్లీషును సమాన అధికారభాషగా కొనసాగించడానికి ఉద్దేశించిన బిల్లులోపాటు త్రిభాషాసూత్రంవంటి ఇతర అంశాలు కూడా వెంటనే శాసన ప్రతిపత్తి కల్పించాలని శ్రీ జగ్‌జీవన్‌రామ్, మరికొందరు సభ్యులు కోరినట్టు తెలుస్తున్నది.

కార్యవర్గం జరిపిన చర్చలప్పుడు త్రిభాషా సూత్రాన్ని ఈ బిల్లులో చేర్చవచ్చునా? లేక దీనికి మరొకమార్గం అవలంబించాలా అన్న విషయం దేశీయాంగమంత్రి పరిశీలిస్తారని ప్రధానమంత్రి చెప్పారు.

కేంద్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షలు 14 భాషల వినియోగాన విషయాన్ని గురించి ఆయన ప్రస్తావిస్తూ, ప్రభుత్వం దీనిని సూత్రప్రాయంగా ఆమోదించిన దన్నారు.

తమిళనాడు సమస్యను కూడా మన సమస్యలుగా గుర్తించాలని, మొత్తంమీద జాతి శ్రేయస్సుకు హానికలుగకుండా వారికిని తోడ్పడాలని ఆయన అన్నారు.

అధికారప్రతినిధి ఒకరు నేడు ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ, కాశ్మీర్‌లోయలో పాకిస్తానీ దుండగులు అక్రమంగా చొచ్చుకొని వచ్చే మార్గాలను వీరు మూసివేసి, వారి దురాక్రమణను నిరోధించడానికి ఉద్దేశించినదని రక్షణశాఖ ప్రతినిధి ఒకరు నేడు పునరుద్ఘాటించారు.

తిత్వాల్‌రంగంలో భారతీయ దళాలు ఆక్రమించుకొన్న అనుకూల ప్రాంతాలు ఉత్తరరంగం పాక్ దుండగులకు సహాయంగా పాకిస్తానీదళాలు రావడానికి ఉపయోగిస్తున్న రహదారిలో కలవు.

యూరి—పూంచ్ రంగంలో పాక్ దుండగులను ఏరివేసే కార్యక్రమంలో భారతసేనలు పెద్దఎత్తున ఆయుధాలు, మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్నట్టు తెలుస్తున్నది.

యూరి—పూంచ్ ప్రాంతంలో రెండు చౌకీలవద్ద బలాయనం చిత్రగిస్తూ, తమ సన్నద్ధులకు విప్పుపెట్టి మరీ పారిపోయినట్టు తెలియవచ్చింది.

యుద్ధవిరమణశ్రేణి పొడవునా అన్ని రంగాలలో ఉభయపక్షాల మధ్య కాల్పులు కొనసాగుతున్నవి.

మెంధార్, రజౌరి, గురియాస్ రంగాలలో ఆగస్టు 29, 30 తేదీలలో పాక్ కాల్పులకు భారత సేన ఎదురుకాల్పులు జరపగా, కొందరు పాకిస్తానీ సైనికులు మరణించడం, క్షతగాత్రులు కావడం జరిగింది. పాకిస్తానీలకు చెందిన కొన్ని జీప్‌లు, డజను బంకర్లు ధ్వంసమైనవని.

భారత భద్రతాదళాల, పాకిస్తానీ దుండగుల మధ్య చిన్న చిన్న సంఘర్షణలు జరిగినట్టు తెలుస్తున్నది. మెంధార్‌రంగంలో యుద్ధవిరమణశ్రేణి దాటడానికి దుష్టిస్తున్న కొందరు పాక్ దుండగులను పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోకి తరిమికొట్టిన సంఘటనలో ఇద్దరు పాక్ దుండగులు హతులైనారు. మిగిలినవారు పారిపోయారు.

కాశ్మీర్‌లోయలో మన భద్రతా దళాలు పాక్‌దుండగుల గుంపుపై కాల్పులు జరపగా ఒకడు మరణించాడు. మరొకడు మరణపాకిలో సహా పట్టుబడ్డాడు. కాశ్మీర్ లోయలో మరొక చోట ఒక ఆటోమాటిక్ రైఫిల్ వశమయింది.



పూనాలో దోపిడీ; గృహదహనాలు

కర్ఫ్యూ అమలు: అల్లర్లను అణిచేందుకు సైనిక సహాయం కోరినట్లు అధికార ప్రకటన

పూనా, సెప్టెంబర్ 1:

నగరంలో దోపిడీలు, దౌర్జన్యాలు, గృహదహనాలు జరిగిన కారణంగా పోలీస్‌కమిషనర్ సైనికసహాయాన్ని అర్థించినట్లు అధికారప్రతిత్యా వెల్లడిఅయింది.

ఇవాళనుంచి రాత్రి ముందలు తెల్లవారువరకూ కర్ఫ్యూ అమలు జరుపుతున్నట్లు మహారాష్ట్ర అంతరంగికి శాఖ మంత్రి దేశాయ్ ప్రకటించారు.

నగరంలో పాటశాలలన్నీ మూసివేశారు. దుకాణాలుకూడా బందువేశారు. బస్సులన్నీ సులు మధ్యాహ్నంనుంచీ ఆగిపోయాయి.

పూల్‌మార్కెట్ ప్రాంతంలో గణపతి విగ్రహానికి అమర్చబడివున్న త్రివర్ణాన్ని ఎవరో త్రాగి కైవశపర్చుకున్నవ్యక్తి లాగివేయడానికి ప్రయత్నించడంతో నగరమంతటా ఉద్రిక్తపరిస్థితి ఏర్పడింది. అతను గణపతివిగ్రహంముందు అసహ్యకరమైన పని చేయడానికి కూడా యత్నించాడని పోలీసులు చెప్పారు. అతణ్ణి అరెస్టు చేశారు.

ఉదయం జరిగిన ఈ సంఘటన అనంతరం 5 భవనాలకు ఇరం నిప్పుపెట్టి వుంటారని పోలీస్ కమిషనర్ ఏ. టి. ద. దేశ్‌ఖేరిలో చెప్పారు.

పోలీసులు మధ్యాహ్నం నగర వీధులలో గస్తీతిరుగుతున్నారు.

నగర మేయర్ పర్వేజ్, కల్లోలిత ప్రాంతాలకు వెళ్ళిన సందర్భంలో తనను ఒక యువకుడు పొడవడానికి ప్రయత్నించాడుకాని వెంటనే పోలీసులు నిర్బంధంలోకి తీసుకున్నారని ఆయన చెప్పారు.

ఒండొరులపై రాళ్ళు విసురుకొంటున్న రెండువర్గాలను సర్దడానికి కల్పించుకోగా ఆ యువకుడు ఈ సాహసానికి తలపడ్డాడని మేయర్ చెప్పారు.

నగర కాంగ్రెసుచే పాక్ చర్యల ఖండన

హైదరాబాద్, సెప్టెంబర్ 1: భారత భూభాగమయిన కాశ్మీరులోనికి అతిక్రమణ దారులను సంపర్కంద్వారా పాక్‌పేనున్న దురాక్రమణుల్ని తిప్పలుదోలిన వెలిబుచ్చుతూ, నగర కాంగ్రెసు కార్యవర్గం ఒక తీర్మానం ఆమోదించింది.

అతిక్రమణదారులను తరిమివేయటంలో భారత ప్రభుత్వం చర్యకు కార్యవర్గం తమ పూర్తి అంగీకారం తెలియజేసింది. ప్రధానికి సర్వతోముఖ వుండేందుకు దేశప్రజలందరూ సమైక్యంగా వుండాలని ఆ తీర్మానంలో కోరారు.

ఈ తీర్మానాన్ని శాసనసభ ఉపసభాపతి శ్రీ నాయక్ ప్రతిపాదించగా శ్రీ ఎన్. నారాయణ సమర్థించారు.

రాష్ట్రంలో కల్లోలాలను చెలరేపేవారిని, పాకిస్తాన్ అనుకూలురులుగలవారిని అణచివేయటానికి రాష్ట్రప్రభుత్వం అవసరమయిన చర్యలన్నింటిని తీసుకొనవలసిందిగా మరొక తీర్మానంలో వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ తీర్మానాన్ని శ్రీ వెంకటేశ్వరరావు ప్రతిపాదించగా మాజీ మేయరు శ్రీ వేదప్రకాష్, బలపరిచారు. కార్యవర్గ సమావేశానికి నగర కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఎల్రం సత్యనారాయణ (ఎం. ఎల్. సి.) అధ్యక్షతవహించారు.

న్యూయార్క్ ప్రతిమార్కెట్

న్యూయార్క్, సెప్టెంబర్ 1	
పారంభం ధర	29.70
ముగింపు ధర	

ఎక్స్‌ప్రెస్, డీలక్స్ బస్సు రేట్లు హెచ్చింపు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబరు 1: జిల్లాలో నడుస్తున్న బస్సుల రేట్లను రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థవారు నేటినుంచి పెంచారు. పెంచిన దాని ప్రకారం బస్సు రేట్లు ఈ క్రింది విధంగా వుంటాయి:—

ఎక్స్‌ప్రెస్ బస్సు రూట్లలో ప్రతి మైలుకు ఇకనుంచి 6 పైసలు చార్జి చేస్తారు.

డీలక్స్ బస్సులకు ప్రతి మైలుకు 6 పైసల నుంచి 8 పైసలకు పెంచారు.

ఫాస్టు సర్వీసులలో కనీస రేటు 20 పైసల నుంచి 30 పైసలకు పెంచారు.

దీనివల్ల రోడ్డు రవాణా సంస్థకు 15 లక్షల రూపాయల ఆదనపు ఆదాయం లభిస్తుంది. ఈ పెంపుదల జంట నగరాలలో వర్తించదు.

ఎక్స్‌ప్రెస్ బస్సులో ప్రయాణించే నాలుగు ఇది పరలో ప్రారంభంలో కొన్ని మైళ్ళ వరకు మైలు ఒక్కంటికి 7 పైసల చొప్పున అటుపిమ్మట 5 పైసలు ప్రతి మైలుకు చార్జి చేసే నారు. ఇప్పుడు ఆలాకాక దారి పొడవునా ప్రతిలుకు 6 పైసల చొప్పున ఒకే రేటు వుంటుంది. డీలక్స్ బస్సు విషయంలో కూడా ఒకే రేటుగా మైలుకు 8

(మిగతా 3 వ పేజీలో)

కాశ్మీర్‌లో యుద్ధం; ఆయూబ్ వెదరింపు

కాల్పుల విరమణ రేఖవద్ద సైనిక చర్యలు సహించబోమని ప్రకటన

రావల్పిండి, సెప్టెంబర్ 1:

"కాశ్మీర్‌లో పాకిస్తానీకు యుద్ధ ప్రమాదం ఏర్పడింది. నుంచు ఈ యుద్ధాన్ని భారతే మనపైరుద్దుతున్నది" అని పాక్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ నేడు మాసారంభంలోచేసే తన రేడియో ప్రసంగంలో ప్రకటించారు.

"యుద్ధ విరమణరేఖ వద్ద కొన్ని నెలలుగా సాగుతున్న కాల్పులు ఇప్పుడు తీవ్రంగా పరిణమించాయి." అని కాశ్మీరంలో ఉభయ దేశాల సైన్యాల మధ్య సంఘర్షణలు జరిగాయని అయూబ్‌ఖాన్ అన్నారు.

"యుద్ధవిరమణరేఖపై భారత బలాత్కారమణలను అతిక్రమణలను ప్రతిఘటించడం పాకిస్తాన్ కొనసాగనియబోదని, కొనసాగనియబోదని" కూడా అయూబ్‌ఖాన్ వెదరింపచేశారు.

"అంతర్జాతీయ ఒప్పందాలు, ఒప్పందాల్లో ఉల్లంఘించడంలో బలప్రయోగానికి పూనుకొన్నది." అని భారత్‌పై ఆయన ఆరోపించారు. పూంచ్—యూరి రంగాలలో "రాజా అతిక్రమణ"ల వల్ల ఈ విషయం బుజుకైనదని కూడా ఆయన అన్నారు.

కాశ్మీర్‌లో పరిస్థితిని పర్యస్తూ "భారత నిర్బంధ విధానాలు వ్యతిరేకంగా ప్రజలు బాహాటంగా జరిపిన తిరుగుబాటు అని ఆయన అన్నారు. "ప్రజల తిరుగుబాటును" యుద్ధ విరమణ రేఖ ఆవలనుంచి పర్యవ అతిక్రమణ దారుల చర్యగా భారత్ చిత్రించడం ప్రపంచాన్ని మభ్యపరచడానికే చేస్తున్న ఎత్తుగడని ఆయన అన్నారు.

అధ్యక్షుడు అయూబ్ తన 15 నిముషాల ప్రసంగంలో ఎక్కువ భాగాన్ని కాశ్మీర్ పరిస్థితిపై వ్యాఖ్యకే వినియోగించారు.

కాశ్మీర్‌లోని మూడు స్థావరాలను "సైనిక బల ప్రయోగంతో భారత్ పునఃక్రమించినది" అని ఆయన అన్నారు. బల ప్రయోగానికి పూనుకోగలమని భారత ప్రధాని ఢిల్లీ బహిరంగ సభలో ప్రకటించినట్టు కొన్ని గంటలలోగానే ఇది సంభవించిందని ఆయన అన్నారు

ఆత్మ రక్షణకు అవసరమని భావించినప్పుడు యుద్ధ విరమణ రేఖను దాటి వెళ్ళడానికి భారత్ వెనుకాడ్డంలేదని భారత రక్షణ మంత్రి శ్రీ చవాన్ ప్రకటనను ఉదహరిస్తూ "బల ప్రయోగానికి యిట్టి వంసెద్ధత అంతర్జాతీయ ఒప్పందానికి విరుద్ధం. పూంచ్, యూరి రంగాలలో తాజా అతిక్రమణల వల్ల ఆ విషయమే ప్రదర్శితమవుతున్నది" అని అయూబ్ అన్నారు.

"బాహాటంగా జరుగుతున్న ఇట్టి దురాక్రమణ చర్యలను అక్రమణలను కొనసాగనియబోము. కొనసాగనియబోము" అని ఆయన అన్నారు.

"జునాగఢ్, హైదరాబాద్‌ల ఆక్రమణతో ప్రారంభమై తదుపరి గోవాను తమ అధీనం చేసిన సామ్రాజ్యవాది సామ్రాజ్యకృత్యాలకు జమ్మూ కాశ్మీర్‌లో ముప్పు ఏర్పడిందని భారత పరిపాలకులు భావించారు. వలసపాలన విధానంలో ఆలనారి పోతున్న జమ్మూ కాశ్మీర్ ప్రజల బాహాటంగా తిరుగుబాటు జరిపారు అని అయూబ్ తన ప్రేక్షకులకు తానే సమాధానం చెప్పుకొన్నారు.

కాశ్మీర్ ప్రజల తిరుగుబాటునుఅతిక్రమణదారుల చర్యగా చిత్రించాలన్న భారత ప్రభుత్వ యత్నం, ప్రపంచాన్ని మభ్యపరచడానికి ఉద్దేశించినదేనని, భారత్ అక్రమణలో కాశ్మీర్ స్వాతంత్ర్యోద్యమ చరిత్రతో ఏ మాత్రం సంబంధం కలవారినైనా ఏ మాత్రం పోషించిన జాలదు అని ఆయన అన్నారు.

"కాశ్మీర్ స్వాతంత్ర్యోద్యమ యోధుల వీరోచిత కృత్యాలను ప్రశంసిస్తూ స్వాతంత్ర్యాభిమానులందరూ వారిని ప్రశంసాభావంతో పరిగణిస్తూనే ఉన్నారని" ఆయన అన్నారు.

భారత నాయకులు, పత్రికలు కూడా భారత సైన్యాయి యుద్ధ విరమణ రేఖను అధిగమించడాన్ని "సమర్థంగా" ప్రకటిస్తున్నారు. అంటే యుద్ధ విరమణ రేఖ మన్నదే వారికి అన్న గౌరవం ఆ మాత్రమేనని వ్యక్తపడుతున్నది, అని ఆయన అన్నారు.

తీవ్రమరణ పోరాటంలో చిక్కుపడిన జమ్మూ, కాశ్మీర్ వీరోచిత ప్రజలకు మద్దతునిచ్చే సమిత్తం ఆజాద్ కాశ్మీర్ నుంచి కాని, పాకిస్తాన్ మరే ప్రాంతం నుంచి కాని ప్రజలు రావడాన్ని ఏవరైనా ఏనిషంగా తప్పు పట్టగలరని ఆయన ప్రశ్నించారు.

దిగుమతి సుంకాల మార్పులపై పునరాలోచన

లోక్ సభలో టి. టి. కె. ప్రకటన: ఫైనాన్స్ బిల్లుకు ఆమోదం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 1:

దిగుమతి చేసుకోనే వస్తువులపై హెచ్చించిన సుంకం విషయంలో తగిన మార్పులు చేయటానికి అవసరమైతే పునరాలోచన జరుగగలదని ఆర్థికమంత్రి శ్రీ కృష్ణమాచారి హామీ యిచ్చిన పిమ్మట లోకసభ ఫైనాన్స్ బిల్లును ఆమోదించింది.

బిల్లుకు అనుకూలంగా 101 వోట్లు, ప్రతికూలంగా 30 వోట్లు వచ్చాయి. ఆగస్టు 19 వ తేదీన ప్రతిపాదించబడిన ఆదాయపు బడ్జెట్టులోగల పన్నుల ప్రతిపాదనలు యీ బిల్లునందు అమలులోకి వస్తాయి. ఈ ప్రతిపాదనలవలన 100 కోట్ల రూపాయలు ఆదాయం వస్తుంది.

స్వతంత్రపార్టీ సభ్యులు శ్రీయుతులు ఎం. ఆర్. మసాని, ఎస్. దండేకర్ ప్రతిపాదించిన ఆరేళ్ళ సవరణలను సభవారు విరాకరించారు. పెట్రోలుపైనా, పెట్రోలు వస్తువులపైనా సుంకాలు హెచ్చించడం తప్పనిసరియైనదని ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కె. ప్రకటించారు. ఆ సవరణలకు వ్యతిరేకంగా 106 మంది, అనుకూలంగా 35 మంది వోటుచేశారు.

మెట్రిక్‌టన్ను డీజిల్‌నూనెకు సుంకం రు. 90 వుండటానికి బదులు 80 రూపాయలనివున్న ఒక ఆచ్చులప్పుడు సవరణలను సభవారు ఆమోదించారు.

ఈ ఆచ్చులప్పుడు ఆర్థికమంత్రి శ్రీ కృష్ణమాచారి హామీ యిచ్చిన పిమ్మట లోకసభ ఫైనాన్స్ బిల్లును ఆమోదించింది.

ఆ సుంకం ఎగుమతిగానే కొనసాగనివ్వాలని, శ్రీ దండేకర్ హామీపడ్డ అర్థికమంత్రి లంగిపోరేదు. దిగుమతి సుంకాలపైన సుంకాలు హెచ్చించడం ధరలు పెరుగుదలపై ప్రభావం పుంజగుదనే విషయాన్ని పలువురు సభ్యులు ప్రధానంగా పేర్కొన్నారు. సమాజంలో అసమానతలు పెరగకుండా యీ సమస్యలు భారం పడకుండా ప్రజాసోషలిస్టుపార్టీ నాయకుడు శ్రీ ఎస్. ఎన్. దివ్యేదీ అన్నారు. పెట్రోలు, పెట్రోలు వస్తువులపైన సుంకం హెచ్చే విషయం అర్థికమంత్రి పునరాలోచించాలని కాంగ్రెసు సభ్యుడు శ్రీ ఆర్. కె. ఖదిల్కర్ అన్నారు. అధ్యక్షులువారే ఎన్నుపుంటే సుంకాలు హెచ్చుచేయనవసరం మానుకొనుట సాధ్యమవుతుందని జనసంఘ సభ్యుడు శ్రీ ఆర్. సి. బదే అన్నారు. అయితే వారి

(మిగతా 3 వ పేజీలో)



స్వాతంత్ర్యదినోత్సవ సంవత్సర భాద్రపద శుద్ధ పంచమి శుక్రవారం 27-8-65 తేదీన కాలంచేశారు గంగినేని వెంకట రామానుజరావునాయుడుగారు (బ్రహ్మదేవ్ & కో, భాగస్వామి) వారు దివంగతులైనారు. పెద్దకర్మ పూర్ణానందం సీటులో మా స్వగృహమందు భాద్రపద శుద్ధ దశమి ఆదివారం 5-9-'65న జరుపబడును. గావున అయిదరపడవలెనని.

నిజయినాడు, 29-8-'65

ఇట్లు, గంగినేని దుర్గాపద్మనాభరావు.

కావలెను

Agents wanted to secure orders for our attractive Calendars Over 300 designs Easy terms Oriental Calendar Mfg Co Sec (26) Calcutta-14

EDUCATIONAL

'Account test for Executive officers subordinate officers parts I, II P W D Deputy inspectors & Headmasters tests, Zilla parishad Employees Account Test Postal tuition Offered Prospectus Free Apply Account test Institute Madras8

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్

ప్రకటన నెం 24 (1965—66)

గ్రూప్ IV సర్టిఫికెట్ (S S L. C. స్టాండర్డ్), ఎగ్జామినేషన్, 1965

ఆంధ్రప్రదేశ్ మినిస్టీరియల్ సర్వీస్, ఆంధ్రప్రదేశ్ జుడిషియల్ మినిస్టీరియల్ సర్వీస్, ఆంధ్రప్రదేశ్ శ్రీకాకుళం సెక్రటేరియట్ సర్వీస్ మరియు ఆంధ్రప్రదేశ్ ట్రెజరీ అండ్ అకౌంట్స్ సబార్డినేట్ సర్వీస్ నందలి ఉద్యోగములలో నియమింపఁబడుట

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ వారిచే 1965వ సంవత్సరములో ఈ క్రింది ఉద్యోగములకు సరాసరి ఎన్నుకొనుటకై ఎస్ ఎస్ ఎల్ సి స్థాయిలో నడుపబడు పోటీ పరీక్షలకు ప్రవేశము పొందుటకై దరఖాస్తులు కోరబడుచున్నవి

(1) ఆంధ్రప్రదేశ్ మినిస్టీరియల్, అండ్ జుడిషియల్ మినిస్టీరియల్ సర్వీసెస్ మరియు ఎ పి ట్రెజరీ అండ్ అకౌంట్స్ సబార్డినేట్ సర్వీసుకు చెందిన లోయర్ డివిజన్ అకౌంటెంట్స్

(ఎ) సెక్యూరిటీ డిపాజిట్టు చేయవలసినవి,

(బి) సెక్యూరిటీ డిపాజిట్టు చేయ భావనము లేనివి,

(II) ఆంధ్రప్రదేశ్ మినిస్టీరియల్, జుడిషియల్ మినిస్టీరియల్ అండ్ ట్రెజరీ అకౌంట్స్ సర్వీసులలోని టైపిస్ట్స్ మరియు షార్ట్ హాండ్ టైపిస్ట్స్ ఉద్యోగములు,

గమనిక: తేది 1.7.1965 నాటికి, హైదరాబాద్ స్టేటు ప్రాంతము నందు 15 సంవత్సరాలు అధికముగ నివసించిన అభ్యర్థులు అన్ని ఖాళీలకు మరియు ఆంధ్ర ప్రాంతము నందు 25 సంవత్సరాలు లోపుగా నివసించిన అభ్యర్థులకు 17 సంవత్సరాలు లోపుగా ఉండవలెను.

(2) స్కూళ్లు కుటుంబము, షెడ్యూల్డ్ తెగల మరియు షెడ్యూల్డ్ ప్రాంతములందలి అధిక నివాసులకు మాత్రమే పరిమితమైన ఉద్యోగములు ఎక్కువ వయోపరిమితి ఎక్కువగా ఉండుట ఏండ్లవరకు పెంచబడును.

విద్యార్థులు కాలేజి కోర్సులకు అర్హత గల ఎస్ ఎస్ ఎల్ సి యందు పరీక్ష లేక, హైస్కూల్ ఎస్ ఎల్ సి పరీక్ష, లేక లోగడ హైదరాబాద్ స్టేట్ యొక్క హైస్కూల్ సర్టిఫికెట్ పరీక్ష, లేక ఫారం III లేక క్లాస్ III లో (పిల్లలు గా గుర్తించబడినవారు) పరీక్ష లేక మద్రాసు, ఆంధ్ర ప్రాంతములో యూనివర్శిటీలో మెట్రిక్యులేషన్ పరీక్ష లేక ఎస్.ఎస్.ఎల్.సి. లేక హైస్కూల్ సర్టిఫికెట్ పరీక్ష లేక ఇంటర్మీడియట్ పరీక్షలలో విద్య గల అభ్యర్థులు అనుబంధం 1 లో "స్థానిక" క్రింద తెలిపి నట్లు సమీపమున గల అర్హతలు కలిగి యుండవలెను.

(ప్రభుత్వోద్యోగులు, ఎస్.ఎస్.ఎల్.సి. డిపార్టుమెంటునుండి తొలగింపబడినవారు లేక కొనసాగకుండా ఉద్యోగము చేయుచున్న అభ్యర్థులు యుద్ధసమయములో సేవచేసినవారు (జి.ఎస్.ఎల్.ఎ. ఎక్స్సర్వీస్ మెన్) బర్మా మాజీ ప్రభుత్వోద్యోగులు, డిపెండెంట్స్ డిపార్టుమెంటునందుండి తొలగింపబడిన సివిలియన్ ఉద్యోగులు మరియు భారత ప్రభుత్వ రేషనింగ్ మరియు సివిలియన్ డిపార్టుమెంట నుండి తగ్గింపబడిన అధికారులు మొదలగువారు ఎస్టేట్స్ అలాట్మెంట్ బ్యూరో (విజయవాడ మరియు విశాఖపట్నం) నుండి తగ్గింపబడిన అభ్యర్థులు, రెగ్యులర్ బేసిస్ లో పనిచేస్తున్న ప్రభుత్వోద్యోగులు, బంగారు పతకాలు అందుకొనుచున్నవారు, ప్రభుత్వ బంగారు కంట్రోల్ అధ్యక్షులవలన నష్టపడినవారికు వయస్సు విషయములో కొంత సడలింపులు మంజూరు చేయబడును. పాకిస్తాన్ కాంటోన్మెంట్ నివాసస్థానాలు మరియు సైన్యాధికారుల నుండి పదవీవిరమణ పొందిన వారు మరియు వారి కుటుంబములకు చెందిన అభ్యర్థులు కూడా పరిమితి విధింపబడినవారు "ఎంప్లాయిమెంట్ ఫారెక్స్ఛేంజ్" నందు నమోదు చేసికొనవలెను.

ఇంటర్వ్యూలు అభ్యర్థులు అందుకొనిన తేదీ నుండి 30—4—1966

[illegible]

జి. సత్యనారాయణ,
సెక్రటరీ.

ఏజంట్లు కావలయును

ఈ క్రింది ఊళ్ళలో ఆంధ్రపత్రిక, సచిత్ర పత్రికకు భారతులను వారి స్వంత బాధ్యతపై నియమించుకొనుటకు న్యూస్ వెండర్లు కావలెను

ఊరు:	జిల్లా:
భీమునిపట్నం	విశాఖపట్నం
తాడేపల్లి	పశ్చిమ గోదావరి

మేనేజరు, ఆంధ్రపత్రిక

ఏజెంట్లు కావలెను

మీ విరామ వేళలలో ఖాళీ ఫినిష్ చేయబడిన కాశ్మీర్ టూత్ అమ్మి వందలు సంపాదించండి. ఉచితకరపత్రములకు వ్రాయండి. Kashmir Industries, Ludhiana-55.

రాంభొట్లపాలెం పంచాయితీ

టెండరు నోటీసు

గుంటూరుజిల్లా రేపల్లె తాలూకా రాంభొట్లపాలెం రేడియో రిడింగు రూములకు చుట్టూ కాంపౌండు వాలు, లెట్రిన్ వగైరా మరియు స్పెషల్ రిపేరు ఎస్టిమేట్లు రెండు కలసి రు. 6300/—లకు డిపాజిట్టు రు. 315—00 చెల్లించి పదరు పనులు చేయుటకు సీలువేసిన టెండర్లు ది 15—9—65 తేదీ సాయంత్రం 4—00 గంటల వరకు సర్పంచి గారిచే తీసుకొనబడును. అదే రోజు పదరు టెండర్లు 4—30 గంటలకు పరిష్కరింప బడును. షరతులు వగైరా ఆఫీసు పని చేయు కాలమందు తెలుసుకొనవలెను.

సర్పంచ్, 31—8—65.

పెదపూడి గ్రామపంచాయతి

టెండరు నోటీసు

తెనాలి తాలూకా పెదపూడిగ్రామ పంచాయితీ ఏరియాలోగం ఈ దిగువ రోడ్డు పనులు చేయు నిమిత్తమై, పంచాయితీ సర్పంచ్ గారిచే గాని, వారి అధికారముపొందినవారిచేగాని, ది. 11.9.65 తేది సాయంత్రం 4 గంటల వరకు సీలువేసిన టెండర్లు తీసుకోబడి అదే రోజు 4½ గంటలకు హాజరైన టెండరుదార్ల సమక్షములో తెరువబడును. ఇతర వివరములు ఆఫీసు పనిచేయు వేళలలో తెలుసుకొనవచ్చును. దరావతులు లోక్కరూపములోగాని, ఎం.ఒ. ద్వారాగాని పనకాలంలో అందులోగుడ చెల్లించవలెను.

పనియొక్క పేరు	ఎస్టిమేటు మొత్తం	డిపాజిట్టు కట్టవలసినది.
9 రోడ్లకు మెటలు, రోలర్సు మరియు ప్రైమర్ కోటింగు చేయుట. మట్టిపని, R.C.C. పైపులువేయుట	రు. 12,600	రు. 630

సర్పంచ్,
31—9—65.

మిలిటరి ఇంజనీరు సర్వీసెస్

విశాఖపట్నమునందు 'ఆర్' అండ్ 'డి' బాయిస్ బ్రెయువింగు ఎస్టాబ్లిష్ (ప్రాంతము నందు పేస్ II పనులకొరకు రోడ్డు మరియు కల్వర్టులు కట్టు పనులకై టెండర్లు జారీకి, దరఖాస్తులు 11.9.65 తేదీవరకు చిక్కఇంజనీరు, సదరన్ జోన్, మద్రాస్—9వారికోరబడుచున్నవి. ఎస్టిమేటు ఖరీదు రు. 3.88లక్షలు. ఇతరవివరములకు 28.8.65 లేక 4.9.65 తేదీగల ఇండియన్ ట్రేడ్ జర్నల్ చూడగోరడమైనది. D4-2(341)/65

కాకినాడ మునిసిపాలిటీ

టెండరు నోటీసు

ఈ క్రింద కనపరచినవాటికి సీల్డు టెండర్లు 17.9.65వ తేదీ సాయంకాలము 4 గంటలలోగా ఈ క్రింద పరితకముగల వారికి చేరునట్లు పంపవలెను. సదరు సీల్డు టెండర్లు ఆరోజు 4.30 గంటలకు బహిరంగముగా తెరువబడును. తదితర వివరములు మరియు టెండరు ఫారములు ఈఆఫీసు నుండి రు. 1/— చెల్లించి పొందవలయును.

I A (1) స్టీలు అలిమేరా 8 డ్రాయర్లు కలది (2) స్టీలు రికార్డు రాక్కులు (3) స్టీలు అలిమేరాలు (4) రోడ్లు మెటలింగు, దావి పనులు రు. 6450/—ఎస్టిమేటుగలవి. ఎస్టిమేటు రేటుపై రు. 100కి 5/—లు డిపాజిట్టు కట్టవలెను. డిపాజిట్టు లేని టెండరు నిరాకరించబడును.

(సం) వె సుబ్రమణ్యశాస్త్రి,
సెక్రెటరీ,
కాకినాడ మునిసిపాలిటీ, చిత్తూరుజిల్లా.

పంచాయితి సమితి

బంగారుపాళెం (చిత్తూరుజిల్లా)

టెండరు నోటీసు

బంగారుపాళెం పంచాయితీసమితి పరిధిలోని కేంద్రములకు, సమితిలోని కొన్ని పంచాయితీ గ్రామములకు, చిత్తూరుజిల్లా రోడ్ లైబ్రరీ ఛార్జీలోనికి అనుమతించిన పుస్తకములు సుమారు రు. 22000/— విలువగలవి సరఫరా చేయుటకు టెండర్లు 8-9-65 తేదీ సా. 4.00 గంటలవరకు బంగారుపాళెం పంచాయితీసమితి ఆఫీసులో బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరుగారి తీసుకొనబడును. అదేరోజు సా. 4.30 గంటలకు హాజరైన టెండర్లు లేక వారి ప్రతినిధులు సమక్షములో టెండర్లు తెరువబడును. టెండర్లు అంగీకరించుటకుగాని లేక ఏ కారణములు లేకుండా త్రోసివేయుటకుగాని బ్లాకు డెవలప్‌మెంట్ ఆఫీసరుగారికి అధికారము గలదు. చిత్తూరుజిల్లా లోకల్ లైబ్రరీ అథారిటీవారిచే ఆమోదింపబడిన పుస్తకముల జాబితా మరియు ఇతర వివరములు ఆఫీసు పనిచేయు వేళలలో ఆఫీసునుండి పొందవచ్చును.

(సం) వె సుబ్రమణ్యశాస్త్రి,
బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసర్.

ఆకాశవాణి

(తెలుగులో వార్తలు
ఉ॥ 7: మ॥ 1.50: సా॥ 7
ఆంగ్లంలో వార్తలు: ఉ॥8: మ॥ 1.30 సా॥ 6: రా॥ 9.)

శుక్రవారం: సెప్టెంబరు 3

హైదరాబాద్-ఎ

(405.4 మీ)

ఉ. 6.30 సుప్రభాతం 6.45 భక్తి రంజని 6.55 సూక్తిముక్తావళి 7.15 లలితసంగీతం 7.20 గాంధిమార్గము 7.45 ఇంటూర్ 8.30 వయోలిన్ 11.45 పాట పాఠాలు.

మ. 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 వనితావాణి 1.40 చిత్రసీత్ 2.00 చిత్రసీత 2.20 ఎస్పార్ అహ్మద్ ఖాన్, ఎల్. ఎమ్. మిశ్రా.

సా. 5.30 స్థానిక ప్రకటనలు 5.35 లలిత సంగీతం 6.00 పద్యపఠనం 6.15 ప్రాంతీయ వార్తలు 6.25 ప్రస్తుతాంశం 6.30 గ్రామీణ రేడియో గోష్ఠి 7.15 విశేషాలు 7.30 బి వి పి 9.30 సాహిత్యాంధ్రి 9.45 ఇంటూర్ 10.35 ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

(265.5 మీ)

విశాఖపట్నం (322.6 మీ)

సా. 6.00 నుండి రా. 9.30 వరకు.

(89.42 మీ)

ఉ. 6.30 ఎ వరకి 8.00 ఎ వరకి 11.45 ఎ వరకి.

మ. 12.30 ఎ వరకి 2.10 గానసుధ.

సా. 5.30 ఎ వరకి 7.15 ఎ వరకి 7.30 జయభేరి 7.45 ప్రకటించబడును 9.15 వీణపై దీక్షితర్ కీర్తనలు 9.30 ఎ వరకి 9.45 వయోలిన్ 10.35 ప్రసారసమాప్తి.

విజయవాడ

(357.1 మీ)

ఉ. 6.30 శుభోదయం 6.45 భక్తి రంజని 6.55 సూక్తి ముక్తావళి 7.20 గాంధి మార్గము 7.45 దేవతి రత్నస్వామి 8.30 హైదరాబాద్ వరకి.

మ. 11.45 పాటశాలకు 12.05 రాష్ట్రగానం 12.15 వార్తలు— వ్యాఖ్యలు 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 వనితావాణి.

సా. 5.30 స్థానిక ప్రకటనలు 5.35 హైదరాబాద్‌వరకి 6.00 పద్యపఠనం 6.25 ప్రస్తుతాంశం 6.30 గ్రామీణ రేడియో గోష్ఠి 7.15 కాస్టెల్ రావులో పరిచయము 7.30 జయభేరి 7.45 ఫిల్మ్ సంగీతం 8.00 సాహిత్యాంధ్రి 8.15 కేవలీరత్న స్వామి 9.15 సంగీతకచేరి 10.35 ప్రసార సమాప్తి.

మద్రాస్-ఎ

(416.7 మీ)

ఉ. 6.30 మంగళ గానం 6.40 తుది స్పాడల్‌గల్ 7.00 వాద్య సంగీతం 7.20 గాంధి అంజలి 8.00 మధుర గీతం.

మ. 12.00 కార్మికుల కార్యక్రమము 12.30 పాటశాలకు 1.00 స్త్రీలకు 1.30 వార్తాగోష్ఠి 1.50 గీతమంజరి 2.10 బృందగానం.

సా. 5.30 ఆర్. శకుంతల 6.05 ప్రాంతీయ శీయిదిగల్ 6.20 మెల్లిశై 6.30 కర్నాట్టం 6.45 శీయిది విశిక్కం 7.00 చిత్రగానం 7.30 వ్యవసాయదారులకు 8.00 నాటిక 8.15 మధుర గీతం 8.30 సంస్కృత కార్యక్రమము 8.45 శ్రోతలు కోరిన పాటలు 9.15 ఎస్. రాజం. 10.30 ప్రసార సమాప్తి.

మద్రాస్-బి

(211.3 మీ)

ఉ. 6.30 ఎ వరకి 6.45 ఎ వరకి 7.15 సంగీతమంజరి 7.30 నాదస్వరం.

మ. 12.30 ఎ వరకి 1.00 వాద్యమాల 2.00 మధుర గీతం 2.10 ఎ వరకి 2.45 పాటశాలలకు.

సా. 5.30 పాశ్చాత్య సంగీతం 6.05 ఎ వరకి 6.20 వాణిజ్యవార్తలు 6.35 ఆర్. శకుంతల 7.15 గీతమాలిక 7.30 జయభేరి 7.45 మెల్లిశై 8.15 ఎ వరకి 8.30 మెల్లిశై 9.30 పాశ్చాత్య సంగీతం 10.35 ప్రసారి సమాప్తి.

తూర్పు పాకిస్తాన్‌లో ముస్లిమేతరుల దుస్థితి

సమితికి నివేదించటం లాభకరంకాదని స్వర్ణ సింగ్ వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 31 : తూర్పుపాకిస్తాన్‌లోని ముస్లిమేతర అల్పసంఖ్యాక వర్గాల మీద ఒత్తిడి కొనసాగింపు తీవ్రాందోళన కలిగిస్తున్నవి. ఈ సమస్యకు తేలిక పరిష్కార మేదీ గోచరించటం లేదని విదేశ వ్యవహారాలమంత్రి శ్రీ స్వరణసింగ్ నేడు రాజ్యసభలో చెప్పారు.

ఈ సమస్యను సమితికి నివేదించినందువల్ల ఏమాత్రం ఫలితం ఉండదన్నా రాయన.

తూర్పుపాకిస్తాన్‌నుంచి వచ్చే శరణార్థుల అస్తిపాక్కుల పరిరక్షణను, లేక వంపవచ్చిన వ్యక్తి తాలూకు కుటుంబాల హక్కుల పరిరక్షణను ప్రభుత్వం ఏంచర్యలు గైకొంటున్నదని పలువురు సభ్యులు ప్రశ్నించారు.

శరణార్థులకు సష్టపరిహారం చెల్లించాలనే ఎత్తుకంఏదీ లేదని, వచ్చినవారికి పునరావాస సదుపాయాలు కలిగించబడుతున్నాయని శ్రీ సింగ్ అన్నారు.

పాకిస్తాన్ అల్పసంఖ్యాకులపై జరుపుతున్న చర్యకు ప్రతీకారం చేయాలన్న శ్రీ కె. కె. షా సూచనను ఆయన తిరస్కరించారు. మనది మతప్రమేయంలేని రాజ్యాంగమనీ, మన ప్రజలపై మనమే ప్రతీకారం చేయటం అసంభవమనీ ఆయన అన్నారు.

విశాఖ జిల్లాలో అనావృష్టి పరిస్థితి

అధికారి నివేదిక: వెల్లడి:

జిల్లా పరిషత్తు సమావేశంలో ఆందోళన

(స్వకీయ విలేఖరి) విశాఖపట్నం, ఆగస్టు 31

విశాఖపట్నం జిల్లాలో లోగడ ఎన్నడూ ఏర్పడనంటువంటి అనావృష్టి పరిస్థితి ఏర్పడినట్లు జిల్లా పరిషత్తు ప్రత్యేక సమావేశంలో అధికారులు వెల్లడించిన నివరాలనుబట్టి తెలుస్తున్నది

జిల్లాపరిషత్తు కార్యాలయంలో జరిగిన ఈ ప్రత్యేక సమావేశానికి శాసన సభ్యులు, సమితి అధ్యక్షులు హాజరయ్యారు. జిల్లాలో ఈ ఏడాది, వచ్చే సంవత్సరం కూడా తీవ్ర క్షామ పరిస్థితులను ఎదుర్కోనవలసివుంటుందని ఆందోళన వ్యక్తపరిచారు. జిల్లాపరిషత్తు అధ్యక్షుడు శ్రీ రాజా సాగి సీతారామరాజు సమావేశానికి అధ్యక్షతవహించారు.

మంత్రి శ్రీ అప్పారావు హాజరయ్యారు. జిల్లాలో పరిస్థితులను పరిశీలించవలసిందిగా ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి తమను ప్రత్యేకంగా ఆదేశించాలని శ్రీ అప్పారావు చెప్పారు. తాను చూచినదంతా ఆహారమంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డికి వివరించి ఆయనను ఈ జిల్లాలో పర్యటించవలసిందిగా విజ్ఞప్తిచేస్తానని శ్రీ అప్పారావు తెల్పారు.

జాయింట్ కలెక్టర్ శ్రీ కె. సుబ్బయ్య జిల్లా పంటపరిస్థితి వివరిస్తూ, గత ఏడాది 5,91,300 ఎకరాలలో మెట్టపంటలు పండించగా, ఈ ఏడాది 2,85,450 ఎకరాలలో మెట్టపంట వేశారని, చెప్పారు. విచారకరమైన విషయాలను ఆయన వెల్లడించారు. గత ఏడాది 3,59,591 ఎకరాలలో వరిపండించగా, ఈ ఏడాది 16,534 ఎకరాలలో మాత్రమే వరిపైరు వేశారని ఆయన పేర్కొన్నారు.

జాయింట్ కలెక్టర్ తాలూకావారీగా వివరాలు సమర్పించారు. వాస్తవమైన ఈ వివరాలవల్ల జిల్లాలో క్షామం ఉద్భవమవుతున్నట్లు పోజరైన సభ్యులు ఆందోళన వ్యక్తపరిచారు.

శ్రీ కె. గోవిందరావు (ఎం. ఎల్. ఎ.) మాట్లాడుతూ, జిల్లాలో ఏర్పడిన క్షామ పరిస్థితులు తక్కువవి ఏమీ కావని అన్నారు. విశాఖపట్నంజిల్లాకు, తూర్పుగోదావరి, శ్రీకాకుళం జిల్లాలనుంచి బియ్యం సరఫరా చేసేందుకు జరిగిన ఒప్పందం విఫలమయిందని ఆయన అన్నారు. మామూలు వాణిజ్యం జరిగేందుకు సక్రమంగా అనుమతించకుండేందని, వ్యాపారం జరగడం లేదని అన్నారు. సబ్బవరం, ఆనకాపల్లి ప్రాంతంలో శారదానదికిందవున్న తెరకుపంట, వర్షాభావంవల్ల దెబ్బతిన్నదని ఆయన అన్నారు.

గతఏడాది గ్రామాల ప్రజలకు కనీసం సెప్టెంబర్‌నుంచి డిసెంబర్‌వరకు జొన్నలు లభించాయని, ఈ ఏడాది ఆ అవకాశం లేదని ఆయన అన్నారు. ఆహార సేటాయింపు విషయంలో ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలను నిర్లక్ష్యం చేస్తున్నదని, జిల్లాలో ఆహార విషయంలో నిమిజరుగనున్నదీ ఎవరూ జోస్యం చెప్పలేరని ఆయన పేర్కొన్నారు.

గ్రామీణప్రజలకు ఆహార సరఫరాకు ప్రభుత్వం బాధ్యతవహించాలని ఆయన అన్నారు. పట్టణ ప్రాంతాలకు 6 వేల టన్నుల సరఫరాచేసేందుకు ప్రభుత్వం బాధ్యతవహించింది. అవాంతర పరిస్థితులలో అవసరాలు తీర్చేందుకు ప్రభుత్వం 40 వేల టన్నుల బియ్యం నిల్వచేయవలసి యితే పరిస్థితి క్లిష్టం కాగలదని ఆయన అన్నారు.

ప్రభుత్వం సకాలంలో బ్లాకులకు సక్రమంగా చెల్లింపులు జరపడం లేదని, అందువల్ల కూడా ప్రజలు ఇబ్బందులకు గురిలవుతున్నారని ఆయన అన్నారు.

శ్రీ పి. వి. రమణ (ఎం. ఎల్. ఎ.) మాట్లాడుతూ, మామూలు పరిస్థితులలో ఈ జిల్లాలో లభ్యమయ్యే ఆహారధాన్యాలు మూడు మాసాలకు మాత్రమే సరిపోతాయని అన్నారు. ఈ ఏడాది యలమంచిలి ప్రాంతంలో అధిక పంటలు దెబ్బతిన్నాయనీ, పంటభూములన్నీ చవుడు భూములుగా కనిపిస్తున్నాయనీ ఆయన అన్నారు. వచ్చేఏడాది పంటకు విత్తనాలు ఉత్పత్తిచేయడం కూడా అసాధ్యమని ఆయన అన్నారు. స్వల్పకాలిక పంటలు పండించేందుకు ప్రభుత్వం విత్తనాలు సరఫరా చేయాలని ఆయన కోరారు.

"ఈ విషయాలు జిల్లాస్థాయిలో చర్చించడం నిరర్థకం. వీటిని మంత్రివర్గస్థాయిలో చర్చించాలి" అని శ్రీ రమణ మంత్రితో అన్నారు.

ఈ ఏడాది పంటలు పూర్తిగా దెబ్బతిన్నందున వచ్చేఏడాది జిల్లాలో ఆహార సమస్య తీవ్రం కాగలదు. ప్రభుత్వ విధానాలవల్ల వీకటిబజార్, తెల్లబజార్ కూడా క్షీణిస్తున్నాయి. ప్రభుత్వం చేసిన ఏర్పాట్లు ఏవీ సక్రమంగా జరగడంలేదు.

శ్రీ కె. సత్యనారాయణ (ఎం. ఎల్. ఎ.) మాట్లాడుతూ, ప్రభుత్వం వెంటనే బియ్యం గాని, ధాన్యంనిల్వలుగాని తీసుకురావట్లయితే గ్రామీణ ప్రజలు క్షామాన్ని ఎదుర్కొనవలసి వుంటుందని అన్నారు. చెరకుతోట దెబ్బతిన్న ఫలితంగా ఏటికొప్పాక ఫ్యాక్టరీ నడవేయలేకపోతున్నది.

శ్రీ అల్లు దశావతారం (ఎం. ఎల్. ఎ.) ప్రసంగిస్తూ, ఆంధ్రప్రదేశ్‌లో దాదాపు క్షామపరిస్థితులు వుండగా తరుగురకాష్టాలు వెంటనే 8 వేల టన్నుల బియ్యం సరఫరా చేస్తున్నందుకు అభిక్షేపణ తెల్పారు. దానిని తగ్గించి ముందు అంతరంగిక పరిస్థితిని సరిచక్కదిద్దాలని ఆయన అన్నారు. విశాఖపట్నం జిల్లాకు 40 వేల టన్నుల అదనంగా నిల్వ ఏర్పాటు చేయవలసిన అవసరం వుందని ఆయన చెప్పారు. జిల్లా పస్తవపరిస్థితులను ప్రభుత్వం ముందు వుంచేందుకు అధికారులు భయపడుతున్నారని శ్రీ దశావతారం ఆరోపించారు. ప్రభుత్వం రైతులకు వెంటనే రెమిషన్ మంజూరు చేయాలని, ఇతర సహాయం చేయాలని ఆయన ఆభ్యర్థించారు.

శ్రీ గంట్యాడ సూర్యనారాయణ (ఎం. ఎల్. ఎ.) మాట్లాడుతూ, అనావృష్టి పరిస్థితులు పురాచారిత్రం కనుండా పరిష్కరించేందుకు శాశ్వతచర్యలు రూపొందించి అమలు చేయాలన్నారు. బాధలు విరివిగా త్రవ్వాలని ఆయన అన్నారు.

నెల్లిమర్ల సంచారుతి సమితి అధ్యక్షుడు శ్రీ పెనుమర్తి సాంబమూర్తి రాజు మాట్లాడుతూ, 30 వేల ఎకరాలలో నాట్లు జరుగగా 25 శాతం మాత్రమే బ్రతికివున్నా యున్నారు. వ్యవసాయ కూలీలకు పనులులేవని, స్వల్ప కాలిక పంటలకు, వరి, జొన్న పంటలకు ఎత్తనాలు సరఫరా చేసేందుకు ప్రభుత్వం తగువద్దతులు రూపొందించాలని ఆయన అన్నారు. పనులులకు విడుదల చేస్తున్న నిధులు సమృద్ధిగా లేవని ఆయన అన్నారు.

అధికారుల జీతాలకు 80 వేలు మంజూరు కాగా పనులకు 71 వేలు మాత్రమే మంజూరవడం విచిత్రంగా వుందన్నారు. పనులకు సక్రమంగా నిధులు విడుదల కావడంలేదన్నారు. భూమితనఖాబ్యాంకులద్వారా దీర్ఘకాలిక — ఋణాలు పంపిణీ చేయాలని ఇటీవల రాష్ట్ర మంత్రివర్గం తీసుకున్న నిర్ణయంవల్ల యిబ్బందులు ఏర్పడగలవని శ్రీ సాంబమూర్తి రాజు విమర్శించారు. ఈ ఋణాలు సమితుల ద్వారా యివ్వాలని ఆయన అన్నారు.

శ్రీ పీసం పన్యాసినాయుడు (ఎం. ఎల్. ఎ.) మాట్లాడుతూ, శ్రీకాకుళం, తూర్పుగోదావరి జిల్లాలనుంచి బియ్యం సరఫరా చేసేందుకు జరిగిన ఒప్పందం విఫలమయిందని ఆయన అన్నారు. మామూలు వాణిజ్యం జరిగేందుకు సక్రమంగా అనుమతించకుండేందని, వ్యాపారం జరగడం లేదని అన్నారు. సబ్బవరం, ఆనకాపల్లి ప్రాంతంలో శారదానదికిందవున్న తెరకుపంట, వర్షాభావంవల్ల దెబ్బతిన్నదని ఆయన అన్నారు.

గతఏడాది గ్రామాల ప్రజలకు కనీసం సెప్టెంబర్‌నుంచి డిసెంబర్‌వరకు జొన్నలు లభించాయని, ఈ ఏడాది ఆ అవకాశం లేదని ఆయన అన్నారు. ఆహార సేటాయింపు విషయంలో ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలను నిర్లక్ష్యం చేస్తున్నదని, జిల్లాలో ఆహార విషయంలో నిమిజరుగనున్నదీ ఎవరూ జోస్యం చెప్పలేరని ఆయన పేర్కొన్నారు.

గ్రామీణప్రజలకు ఆహార సరఫరాకు ప్రభుత్వం బాధ్యతవహించాలని ఆయన అన్నారు. పట్టణ ప్రాంతాలకు 6 వేల టన్నులు సరఫరాచేసేందుకు ప్రభుత్వం బాధ్యతవహించింది. అవాంతర పరిస్థితులలో అవసరాలు తీర్చేందుకు ప్రభుత్వం 40 వేల టన్నుల బియ్యం నిల్వచేయవలసి యితే పరిస్థితి క్లిష్టం కాగలదని ఆయన అన్నారు.

ప్రభుత్వం సకాలంలో బ్లాకులకు సక్రమంగా చెల్లింపులు జరపడం లేదని, అందువల్ల కూడా ప్రజలు ఇబ్బందులకు గురిలవుతున్నారని ఆయన అన్నారు.

శ్రీ పి. వి. రమణ (ఎం. ఎల్. ఎ.) మాట్లాడుతూ, మామూలు పరిస్థితులలో ఈ జిల్లాలో లభ్యమయ్యే ఆహారధాన్యాలు మూడు మాసాలకు మాత్రమే సరిపోతాయని అన్నారు. ఈ ఏడాది యలమంచిలి ప్రాంతంలో అధిక పంటలు దెబ్బతిన్నాయనీ, పంటభూములన్నీ చవుడు భూములుగా కనిపిస్తున్నాయనీ ఆయన అన్నారు. వచ్చేఏడాది పంటకు విత్తనాలు ఉత్పత్తిచేయడం కూడా అసాధ్యమని ఆయన అన్నారు. స్వల్పకాలిక పంటలు పండించేందుకు ప్రభుత్వం విత్తనాలు సరఫరా చేయాలని ఆయన కోరారు.

"ఈ విషయాలు జిల్లాస్థాయిలో చర్చించడం నిరర్థకం. వీటిని మంత్రివర్గస్థాయిలో చర్చించాలి" అని శ్రీ రమణ మంత్రితో అన్నారు.

ఈ ఏడాది పంటలు పూర్తిగా దెబ్బతిన్నందున వచ్చేఏడాది జిల్లాలో ఆహార సమస్య తీవ్రం కాగలదు. ప్రభుత్వ విధానాలవల్ల వీకటిబజార్, తెల్లబజార్ కూడా క్షీణిస్తున్నాయి. ప్రభుత్వం చేసిన ఏర్పాట్లు ఏవీ సక్రమంగా జరగడంలేదు.

శ్రీ కె. సత్యనారాయణ (ఎం. ఎల్. ఎ.) మాట్లాడుతూ, ప్రభుత్వం వెంటనే బియ్యం గాని, ధాన్యంనిల్వలుగాని తీసుకురావట్లయితే గ్రామీణ ప్రజలు క్షామాన్ని ఎదుర్కొనవలసి వుంటుందని అన్నారు. చెరకుతోట దెబ్బతిన్న ఫలితంగా ఏటికొప్పాక ఫ్యాక్టరీ నడవేయలేకపోతున్నది.

శ్రీ అల్లు దశావతారం (ఎం. ఎల్. ఎ.) ప్రసంగిస్తూ, ఆంధ్రప్రదేశ్‌లో దాదాపు క్షామపరిస్థితులు వుండగా తరుగురకాష్టాలు వెంటనే 8 వేల టన్నుల బియ్యం సరఫరా చేస్తున్నందుకు అభిక్షేపణ తెల్పారు. దానిని తగ్గించి ముందు అంతరంగిక పరిస్థితిని సరిచక్కదిద్దాలని ఆయన అన్నారు. విశాఖపట్నం జిల్లాకు 40 వేల టన్నుల అదనంగా నిల్వ ఏర్పాటు చేయవలసిన అవసరం వుందని ఆయన చెప్పారు. జిల్లా పస్తవపరిస్థితులను

కాశ్మీర్‌లో తాజా పరిస్థితులు

పార్లమెంటరీ సంప్రదింపుల సంఘంలో చర్చ

న్యూఢిల్లీ, ఆగస్టు 31 : విదేశాంగ వ్యవహారాల పార్లమెంటు సంప్రదింపుల సంఘం నేడు సమావేశమై, కాశ్మీర్‌లోని తాజా పరిస్థితులను చర్చించింది.

ముఖ్యంగా సమితిలో యీ వ్యవహారంపై జరిగిన దవుత్యాలు పరిణామాలు గురించి వీరు చర్చించారు.

ఈ సందర్భంలో కాశ్మీర్‌పై భారత్ వైఖరిని విదేశాంగమంత్రి శ్రీ స్వరణసింగ్ వివరించారు.

పోలీ, సమితి ప్రధాన కార్యదర్శికి శ్రీ నిమ్మో నివేదిస్తున్న విషయాలు, వర్తమానాలు దాటిపై భావాలో కేంద్ర సమితి ప్రధాన కార్యదర్శి శ్రీ ఉథాంట్ ప్రకటన చేస్తారనీ, దానిపై యిప్పుడప్పుడే ఏమీ అనుకోడంలేదని, చెప్పడం అసంభవం అని, శ్రీ స్వరణసింగ్ అన్నారు.

దక్షిణ వియత్నాంలోని పరిస్థితులు గూడా యీ సమావేశంలో చర్చించారు.

శ్రీ స్వరణసింగ్, భారత్ వైఖరిని మరోసారి ఉద్ఘాటించారు. అక్కడ అమెరికా దుశ్చర్యలను మానివేయాలి, అన్నారు.

పోలో వియత్నాం సమస్యను పరిష్కరించడానికి కొత్తగా ఏదేనా ప్రతిపాదన వచ్చినట్లు తమకు ఏమీ వర్తమానం రాలేదని ఆయన అన్నారు. నానర్, సోవియట్ నాయకులతో మాస్కోలో చేస్తున్న చర్చల పర్యవసానంపై తనకింకా ఏమీ తెలియరాలేదని శ్రీ స్వరణసింగ్ అన్నారు.

ఆఫ్రో ఆసియన్ సమావేశం కూడా యీ సందర్భంలో చర్చించడం జరిగింది.

సమావేశంయొక్క తాత్కాలిక భారత్ అంగీకరించినట్లు శ్రీ స్వరణసింగ్ ప్రకటించారు.

విదేశాంగమంత్రుల సమావేశానికి అక్టోబర్ 28 వ తేదీ, ప్రభుత్వాధినేతల సమావేశం నవంబర్ 6కి అంగీకరించారు.

మంత్రి అలీఖాన్ కారుకు స్వల్ప ప్రమాదం

హైదరాబాద్, ఆగస్టు 31 : నేడు హైదరాబాద్‌కు కొన్న

యు. పి. ఎస్. సి. పరీక్షలు :

'ప్రభుత్వ నిర్ణయంవల్ల దేశంచిన్నాభిన్నంకాదు'

లోక్‌సభలో శ్రీ నందా విస్పష్ట ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 1 :

కేంద్ర జౌళీయోగ మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా నేడు లోక్ సభలో మాట్లాడుతూ, యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షలను ప్రధానమైన ప్రాంతీయ భాషలలో నిర్వహించాల్సిన ప్రభుత్వ నిర్ణయం, దేశం చిన్నాభిన్నం కావడానికి ఏ మాత్రం దారి తీయబోదని చెప్పారు.

భాషల విషయంలో ప్రభుత్వం తీసుకున్న లన్న తన తొలి నిర్ణయాన్ని అమలుజరుపు నిర్ణయంవలన భారతదేశం వివిధ భాషా ప్రాంతాలుగా చిన్నాభిన్నమయ్యే అవకాశము కలదేమో ప్రభుత్వం పరిశీలించినదా అని శ్రీ హేమ్‌బారువా అడిగిన ప్రశ్నకు శ్రీ నందా జవాబిస్తూ, అన్ని విషయాలను పూర్తిగా పరిశీలించినమీదటే ప్రభుత్వం నిర్ణయాన్ని తీసుకున్నదని తెలిపారు.

ఆ నిర్ణయం ఫలితంగా పశ్చిమ పేర్కొన్న పరిణామం జరుగుగందున్న వాదంలో తాము ఏకీభవించమని ఆయన అన్నారు.

అంతకుముందు శ్రీ ఎం.ఎల్. ద్వివేది అడిగిన ప్రశ్నకు ఉపమంత్రి శ్రీ ఎల్.ఎన్. మిశ్రా సమాధానమిస్తూ, రాజ్యాంగంలో పేర్కొన్న అన్ని భాషలలోను యూనియన్ పబ్లిక్ సర్వీస్‌కమిషన్ పరీక్షలను ఒకేసారి నిర్వహించాలన్నది ప్రభుత్వం సంకల్పమని చెప్పారు.

ప్రభుత్వ నిర్ణయం ఏ విధంగాను రాజ్యాంగంలో పేర్కొన్న అంశాలతో సంఘర్షణ పడదని ఆయన అన్నారు.

ఈ ఏడాది సెప్టెంబరునుంచి యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షల నిర్వహణలో ప్రత్యామ్నాయభాషగా హిందీని ప్రవేశపెట్టా లన్న తన తొలి నిర్ణయాన్ని అమలుజరుపడంలో ప్రభుత్వం ఎందువల్ల జాప్యం చేస్తున్నదని, శ్రీ ద్వివేది ప్రశ్నించారు.

మరికొన్ని ప్రశ్నలకు శ్రీ మిశ్రా జవాబిస్తూ, యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ వారు మోడరేషన్ విషయంలో సంతృప్తికరమైన పథకాన్ని రూపొందించగలరని, అఖిలభారత ఉద్యోగాలలో ఏ ఒక్క భాషా వర్గానికి అదనపు సౌకర్యం కలుగకుండా చూడడమే ఈ పథకంలో ప్రధానాంశం కాగలదని తెలిపారు. సమాన ప్రమాణాలు పాటించబడేటట్లు చూడడమే పథకం లక్ష్యమని ఆయన వివరించారు.

అఖిలభారత ఉద్యోగాలలో రాష్ట్రాలకు ప్రాతినిధ్యం కల్పించే విషయంలో కోటా పద్ధతిని ప్రవేశపెట్టే ప్రతిపాదనను ప్రభుత్వం ఎందువల్ల తిరస్కరించిందీ దేశీయోంగశాఖ సహాయమంత్రి శ్రీ జైలాల్ వాఘాథి శ్రీ ఎ.పి. శర్మకు వివరించారు.

కోటా పద్ధతిని ప్రవేశపెట్టడానికి ఏర్పడే రిస్థితిని గురించి "సమూన పరిస్థితి" జరిగినదని ఆయన అన్నారు.

1963లో రాష్ట్రాలకు 112 ఉద్యోగాలను కేటాయించడం జరిగిందనీ, కోటా పద్ధతిని కనుక ప్రవేశపెట్టినట్లయితే, యూనియన్ పబ్లిక్‌సర్వీసుకమిషన్ పరీక్షలలో మొదటి 30 ర్యాంకులను పొందిన అభ్యర్థులకు ఉద్యోగాలు రావని తక్కువ ర్యాంకులు పొందిన వారికి ఉద్యోగాలు లభిస్తాయని ఆ పరిణామవల్ల తేలినదని ఆయన విశదీకరించారు.

త్రిపాఠీకి కామరాజ్ సలహా

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 1 : ఉత్తరప్రదేశ్ కాంగ్రెస్‌లో మంత్రివర్గ సర్దుబాటువల్ల తమకు కలుగుతున్న ఇబ్బందులను గురించి పరిశీలించగలనని ఉత్తరప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కమలాపతి త్రిపాఠీకి కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్ నేడు చెప్పారు.

తన నిర్ణయం ప్రకటించేవరకు తిరుగుబాటు కాంగ్రెస్‌వర్గం సంక్షోభాన్ని పెంచే చర్యలేవీ తీసుకోరాదని ఆయన అన్నారు.

శ్రీ త్రిపాఠీ నేటి ఉదయం శ్రీ కామరాజును కలుసుకున్నప్పుడు లఖీష్మాపర్గం నిర్ణయం తెలియబడింది.

మార్కెట్‌ధరలు

హైదరాబాదు

హైదరాబాద్, సెప్టెంబర్ 1 : జె. ఇరుప్రకాశం అండ్ కంపెనీ ఉప్పుగూడ హైదరాబాద్

1. తెల్ల జొన్నలు	70–76
2. ఎర్ర జొన్నలు	65–68
3. పల్లి జొన్నలు	105–132
4. సజ్జలు	90–94
5. కందులు	80–84
6. పెసరకందులు (చిన్నవి)	80–82
7. పెసలు	–
8. శెనగలు	140–145
9. అలసలు	66–67
10. తెల్లము	36–56
11. మిర్చి	150–220
12. వింతపండు	150–225
13. ఉల్లిగడ్డ	20–26
14. గోధుమలు	110–130
15. ఎర్ర గోధుమలు	105–109
16. మక్క గోధుమలు	115–120
17. కుసుమలు	80–85
18. నువ్వులు	150–180
19. ఇలాతి పలుకు చిన్నది	120–138
20. ఇలాతి పలుకు పెద్దది	162–164
21. ఆముదాలు	88–91
22. వత్తి గింజలు	60–61
23. మంచిమూనె	
24. పెద్ద కుడివప్పు	125–128
25. ఎన్న కుడి వప్పు	114–118
26. వి నప్పుపు	90–95
27. పెసరపప్పు	110–112
28. ఉగపప్పు	
29. పిరితగపప్పు	124–126
30. లంకపప్పు	
31. ధనియాలు	185–190
32. ఎలాతికాయ	

వెండి మార్కెట్

హైదరాబాద్ సెప్టెంబర్ 1 : సముద్రాల ధానులుగారు వండయ్య పేండి బంగారం, వరకుల, ఇద్దియాంబర్ బజార్, హైదరాబాద్ ఫోన్ నెంబర 43080

1 వెండి 1 కిలోగ్రాము రు	297–00
2 వెండి 10 గ్రాములు రు	3 06

మద్రాస్ మార్కెట్

వెండి ధరలు

మద్రాసు, సెప్టెంబర్ 1 :

వెండి కిలోగ్రాం	రు. 309–00
వెండి విల్లంధర 10 గ్రాములు	రు. 3–15

వేరుశనగనూనె

మద్రాసు గడ్డంగవద్ది విల్లంగా 100కిలోగ్రాములు రెడి రు. 320–00

వేరుశనగకాయలు

బోల్డు 80 కిలోగ్రాములు

సుపీరియర్ కోడై పట్టాణ	రు. 122–00

ఆముదం

100 కిలోగ్రాములు

తిరువిత్తా రు	రు. 215–00

కొబ్బరినూనె

కిలస్ ఎల్. ఎస్.	రు. 80–50
ఆరోపే	రు. 79–50
రాజా	రు. 79–50

వేరుశెనగపిండి

72 కిలో బస్తా రు. 35–25

విజయవాడ ఆంధ్రపత్రిక కార్యాలయంలో ఆగస్టు 30 వ తేదీ సోమవారం వినాయకచవితినాడు ప్రతిష్ఠితుడై పూజలందుకున్న శ్రీ వినాయకుడు.

బెంగాల్, తూర్పు పాక్ సరిహద్దు గుర్తింపు

అక్టోబర్ 15 న కార్యక్రమము ప్రారంభించడానికి నిర్ణయం

కలకత్తా, సెప్టెంబరు 1 : పశ్చిమ బెంగాల్, తూర్పు పాకిస్తాన్ మధ్య సరిహద్దులో గుర్తులు నాటబడని ప్రాంతాల సర్వేను అక్టోబరు 15న ప్రారంభించాలని భారత పాక్ అధికారుల సమావేశం నిన్న ఇక్కడ నిర్ణయించింది.

ఈ రంగంలోని మొత్తం 1439 మైళ్ల సరిహద్దులో 100 మైళ్ల మాత్రమే గుర్తులు నాటవలసి ఉన్నది.

అధికారుల రెండు రోజుల సమావేశం నిన్న ఇక్కడ ముగిసింది.

సరిహద్దులో గుర్తులు నాటే నిమిత్తం తయారుచేసిన 49 పటాలలో 17 పటాలపై అధికారులు సంతకాలు చేశారు.

మొన్నటి సమావేశంలో పాక్ ప్రతినిధుల భారత్‌పై చేసిన విమర్శల ఫలితంగా చెలరేగిన ఉద్రిక్తతవల్ల అన్ని పటాలపై సంతకాలు చేయడం సాధ్యపడలేదు.

తెహ-ట్టాకరింపూర్ మధ్య పొయిన సరిహద్దు దిమ్మెలను తిరిగి నాటనికూడా సమావేశం నిర్ణయించింది.

యుజిసిస్కేళ్లఅమలులో రాష్ట్రాల వైముఖ్యం

న్యూఢిల్లీ సెప్టెంబర్ 1 :

విశ్వ విద్యాలయం, కళాశాలల అధ్యాపకులకు విశ్వ విద్యాలయాల గ్రాంట్సుసంఘం సిఫార్సుచేసిన వేతనాల స్కేలును అమలు చేయడానికి తమ వంతు వాటా యివ్వడంలో కొన్ని రాష్ట్రాలు వెనుదీసినందున ఏర్పడిన పరిస్థితిని తాను గుర్తించానని కేంద్ర విద్యాశాఖ మంత్రి శ్రీ ఎం. సి. చాగ్లా నేడు లోక్‌సభలో చెప్పారు.

శ్రీ భగవత్ ఝా ఆజాద్ ప్రశ్నకు విద్యామంత్రి సమాధానమిస్తూ అయిదేళ్ల ఆనంతరం రాష్ట్ర ప్రభుత్వం లేదా ఆయా సంస్థల యాజమాన్యాల వారు బాధ్యత వహించేందుకు స్పష్టంగా నిర్ణయించి సిఫార్సు తర్వాత ఈ సిఫార్సు అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వాలలో సమానంగా విరాళం యివ్వడానికి విశ్వవిద్యాలయ విరాళాల సంఘం సంసిద్ధతను తెలిపిందని అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వాలు ఈ బాధ్యత వహించ జాలమని విద్యా మంత్రికి విజ్ఞప్తులు పంపాయి. దాంతో క్లిష్ట పరిస్థితి ఏర్పడ్డ మయింది.

ఈ సిఫార్సులను అమలు చేయడంలో విశ్వ విద్యాలయ విరాళాల సంఘం వారికి తోడ్పడేందుకు నాల్గవ ప్రణాళిక నుంచి ఆ సంఘానికి కేంద్ర ప్రభుత్వం ఆదనంగా నిధులను కేటాయిస్తుందా ? అని శ్రీమతి తారకేశ్వరి సిన్హా ప్రశ్నించారు.

అది ప్రణాళికేతర వ్యయంగా ఉండాలని యోచిస్తున్నట్లు శ్రీ చాగ్లా సమాధానమిచ్చారు. విద్యామంత్రుల సమావేశం దీనిని ఏకగ్రీవంగా ఆమోదించిందని అన్నారు. రాష్ట్రాలు తమ వనరులను పెంపొందించుకుంటే కేంద్రం తోడ్పడ గలదని ఆయన చెప్పారు.

ప్రాథమిక, సెకండరీ ఉపాధ్యాయుల వేతనాల విషయంలో ఏమైనా మార్పు వచ్చిందా అని శ్రీ డి. సి. శర్మతో పటు పలువురు ప్రశ్నించారు.

ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం జిల్లాలో ప్రాథమిక, సెకండరీ ఉపాధ్యాయులకు స్వల్పంగా జీతాలు పెంచిందని శ్రీ చాగ్లా చెప్పారు. ఉపాధ్యాయులకు మంచి జీతాలు యివ్వవలసిన ప్రాముఖ్యాన్ని రాష్ట్రాలు గుర్తించ గలవని తాను భావిస్తున్నానని శ్రీ చాగ్లా పేర్కొన్నారు.

అక్టోబరులో విద్యాశాఖ డైరెక్టరేట్ విభజన

గుంటూరు మహిళా కళాశాల సభలో ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) గుంటూరు, సెప్టెంబర్ 1 :

విద్యాశాఖ డైరెక్టరేట్ల విభజన బహుశా అక్టోబర్ 1వ తేదీకి జరగగలదని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి యివాళ ఇక్కడ స్త్రీల కళాశాలలో మాట్లాడుతూ తెలియజేశారు.

ప్రాథమికవిద్య, ఉన్నతపాఠశాలలకు ఒకడైరెక్టరేట్, కళాశాలలు, విశ్వవిద్యాలయ విద్యకు ఒక డైరెక్టరేట్ ఏర్పాటవుతుంది. నాల్గవ ప్రణాళికలో విద్యావ్యాప్తికి ఎక్కువ ప్రాధాన్యం కలుగజేస్తామని, విద్యకు 64 కోట్ల రూపాయలు కేటాయిస్తామని ముఖ్యమంత్రి తెల్పారు. వీలైనంతవరకు గ్రామాలలో కూడా తగినంత మంది బాలికలు వుంటే వారికి ప్రత్యేకంగా ఉన్నత పాఠశాలలు ఏర్పాటు చేయబడతాయన్నారు. మహిళా కళాశాలలో లలిత కళలకు ప్రాధాన్యం ఇస్తామని ఆయన పేర్కొన్నారు. గృహశాస్త్రం విషయం ప్రస్తావించి కేవలం పుస్తక జ్ఞానంవల్ల సంటయిచేస్తే బాగుండదని, చప్పగివుంటుందని సలహా యిచ్చారు.

గృహ శాస్త్ర, చిత్ర కళ భవనములకు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రారంభోత్సవం చేశారు.

ప్రిన్సిపాల్ శ్రీమతి శివబాలి స్వాగతం చెప్పారు.

మద్ది మంగయ్య విగ్రహావిష్కరణ

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి కృషి క్రమంలో శ్రీ మద్దిమంగయ్యగారి కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంలో శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రసంగిస్తూ, గుంటూరుజిల్లాలో వచ్చే ఏడాది స్త్రీల పాలిటెక్నిక్ ఏర్పాటుచేయగలమన్నారు.

ఈ సందర్భంలో జరిగిన సభకు ఆంధ్రప్రదేశ్ శాసనసభ్యుడు అధ్యక్షుడు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య అధ్యక్షత వహించారు. శ్రీ మద్ది సుదర్శనం స్వాగతం చెప్పారు.

అనంతరము ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి జిల్లాపరిషత్తు ఉద్యోగుల వివాహ గృహాలకు శంకుస్థాపన చేశారు. ఎక్కువ మార్కులు సాధించుకున్న 29 పాఠశాలలకు ఈ సమావేశంలో ముఖ్యమంత్రి యోగ్యతా పత్రాలు బహూకరించారు.

ఉత్తర సరిహద్దులో 3 లక్షల చైనా సైనికులు

సిమ్లా, సెప్టెంబర్ 1 :

భారత ఉత్తర సరిహద్దులలో మూడు లక్షల మంది కమ్యూనిస్టు చైనా సైనికులు కలరని న్యాయ శాఖామంత్రి శ్రీ ఎ. కె. సేన్ చెప్పారు.

శ్రీ సేన్ ఒక పత్రికాగోష్ఠిలో మాట్లాడుతూ, కాశ్మీర్ వివాదంలో పాకిస్తాన్‌కు చైనా "బాగా తోడ్పడుతున్న" దనడంలో తనకెట్టి సందేహం లేదన్నారు.

ఇక్కడ జరిగే కామన్వెల్త్ న్యాయ శాఖామంత్రుల సమావేశంలో పాల్గొనడానికి శ్రీ సేన్ వచ్చారు.

ఒక్కొక్క డివిజన్‌కు 14000 మంది చొప్పున 20 డివిజన్లలో చైనా సైనికులు భారత్ ఉత్తరసరిహద్దులలో 1800 మైళ్ల పొడవునా కలరని శ్రీ సేన్ తెలిపారు.

పశ్చిమబెంగాల్ పి.సి.సి. కార్యదర్శి బర్తరఫ్

కలకత్తా, సెప్టెంబర్ 1 : తమను లక్ష్య పెట్టక, తన ఆదేశాలను స్వతంత్రంగా వ్యవహరిస్తున్న కారణంగా పశ్చిమబెంగాల్ ప్రదేశ్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ నిర్మలేందు దేవ్‌ను పదవినుంచి తొలగిస్తూ, పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ అజయ్‌కుమార్ ముఖర్జీ ఉత్తర్వు చేశారు.

చంద్రమండలానికి

'ఎనిమిది రోజుల యాత్రకు మానవుని దేహస్థితి తగినదే'

జెమిని-5 ఫలితాలపై నిపుణులఅభిప్రాయం

కేప్‌కెనడీ, ఫ్లాంరిడా, సెప్టెంబర్ 1 :

చంద్రమండలానికి ఎనిమిది రోజులపాటు యాత్ర జరపడానికి శారీరకంగా మానవుడు సమర్థుడేనన్న విషయం అమెరికా జరిపిన జెమినీ-5 రోదసీ నౌక ప్రయోగంవల్ల ఋజువయింది.

రోదసీయాత్రనుంచి గత ఆదివారము నాడు తిరిగివచ్చిన గార్డన్‌కూపర్, చార్లెస్ కాన్రాడ్ ఆరోగ్య పరిస్థితిని పరిశీలించిన డాక్టర్ చార్లెస్ బెర్రీ తన నివేదికలో పై అభిప్రాయాన్ని వెలిబుచ్చారు.

డాక్టర్ బెర్రీ నిన్న పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ, రోదసీయాత్రికులు ఇరువురూ, రేపే తిరిగి14 రోజులపాటు రోదసీ యాత్ర జరపడానికి తాము అనుమతించడానికి వీలయినంతగా ఆరోగ్యంగా ఉన్నారని చెప్పారు.

ఇకముందు యాత్రలలో అమెరికన్ రోదసీయాత్రికులు ఇరువురూ ఒకేసారి నిద్రపోగలరని, జెమిని—5 నౌకలోని ఇద్దరు నిద్ర విషయంలో కొంత యిబ్బందికి లోనైనారని, ఒకరు నిద్రపోతుండగా విధి నిర్వహణలో ఉన్న మరొకరు చేస్తున్న సవ్వడి దీనికి కారణమని ఆయన తెలిపారు.

మికోయాన్ అభినందనలు

మాస్కో, సెప్టెంబరు 1 : జెమిని—5 ప్రయోగం విజయవంతంగా ముగిసినందుకు అమెరికా అధ్యక్షుడు శ్రీ జాన్సన్‌కు తన అభినందనలను తెలియజేస్తూ సోవియెట్ యూనియన్ అధ్యక్షుడు శ్రీ అనస్తాస్‌మికోయాన్ ఒక సందేశాన్ని పంపారని టాస్ వార్తాసంస్థ తెలియజేసింది.

ఇద్దరు అమెరికన్ రోదసీ యాత్రికులు కూపర్, కాన్రాడ్‌లకుకూడా ఆయన తన అభినందనలను అందజేశారు.

బస్సురేట్లు హెచ్చింపు

(1 వ పేజీ తరువాయి)

పైసలు నిర్ణయించారు.

రోడ్డు రవాణా సంస్థ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు శ్రీ వి. పి. రామారావు నేటి మధ్యాహ్నం ఆంధ్రపత్రిక ప్రతినిధితోమాట్లాడుతూ డీసిల్ ఆయిల్‌పై కేంద్ర ప్రభుత్వం పన్నును పెంచడం వల్లను, తమ సంస్థలో పని చేస్తున్న ఉద్యోగస్థులకు కరువు భత్యం పెంచినందువల్లను, అందుకు కావలసిన ఆదాయాన్ని సమీకరించుకొనడానికి బస్సు రేట్లను అధికం చేయవలసి వచ్చిందని అన్నారు.

డీసిల్ ఆయిల్‌పై పన్ను పెంచినందువల్ల 20 లక్షల రూపాయలు కరువుభత్యం పెంపుదలవల్ల 15 లక్షల రూపాయలు అదనంగా రాష్ట్రరోడ్డు రవాణా సంస్థ భరించవలసివుంటుంది.

హాజీపీర్ కనుమ ఆక్రమణలో మనబలాలఅసమానపరాక్రమం

యూరి రంగంలో శత్రువులతో జరిగిన భీషణ పోరాటం వివరాలు

యుద్ధవిరమణ రేఖవద్ద ఒక ప్రదేశం నుంచి, సెప్టెంబర్ 1 : యుద్ధ విరమణ రేఖను దాటి వెళ్ళి సాధించిన విజయాల వల్ల మన సైనికులకు, సైన్యాధికారులకు కలిగిన నైతిక ధైర్య స్థైర్యాలు స్పష్టంగా వ్యక్త పడుతున్నాయి. ఇంతటి మహత్తర హర్షోత్సాహాలు మున్నెన్నడూ ఎరుగమని వారు చెబుతున్నారు. "శత్రువును నిశ్శేషంగా నిర్మూలించగలం" అనే మాట వారితో సర్వసాధారణంగా వినపడుతున్నది.

పాక్ ఆక్రమిత కాశ్మీర్ అధ్యక్షుడు తమ స్థావరాలను పరిస్థితి పూర్తిగా విషమించక ముందే ఖాళీచేసి వెళ్ళవలసిందని భారత్‌ను కోరినట్లుగా పాక్‌రేడియో చేసిన ప్రచారాన్ని తమ కంటకాలలో ఉన్న భారత సైన్యాధికారులు వింటూ నిరగబడి నవ్వారంటే, వారి ఉత్సాహం ఎంతగా ఉన్నదో విదిత మవుతుంది.

ఇప్పటికి సాధించిన విజయాలకే వారు సంతృప్తి చెంది సమర్థు లవుతున్నారని భావించ నవసరంలేదు. చెట్టి విసర్తు సైనా ఎదుర్కొని అవసరమైనప్పుడు గట్టి దెబ్బ తీయడానికి వారు సంసిద్ధంగా ఉన్నారు.

యూరి ప్రాంతంలో శత్రువులపై మన బలాల తుపాకీ కాల్పుల ధ్వనులు ఆ పర్వత ప్రాంతం అంతటా మార్మోగుతున్నాయి.

అయితే ఆ పరిసర పర్వతసీమలలో జీవనం ప్రశాంతంగా సాగుతున్నది. భీతావహం పక్కడాలేదు. అంతేకాక మన సైనికులు తమ సామగ్రులను, సరుకులను పర్వతాగ్రాల పైకి చేరవేసుకోవడంలో సాయం చేయడానికి స్థానిక ప్రజలు ఉత్సాహంతో ముందుకు వస్తున్నారు. పండంతాని మంది సామాన్లు చేరవేస్తున్నారు.

హాజీపీర్ కనుమను స్వాధీన పరచుకొన్నప్పుడు మన బలాలు తూర్పున ఉన్న పెద్దూరి మంచి, పశ్చిమం గా ఉన్న "శంఖ్" మంచి పీఠభూములలో దాడి జరిపాయి. పాక్ బలాలు బలవత్తరంగా ఉన్న "శంఖ్" పిట్ట పిల్ల పోరాటం జరిగింది. అక్కడ పాక్ సైనికులు గల బంకర్లు, తవ్విన కాల్వలు సైతం దుర్భేద్యమైనవి.

వారు తమ స్థావరం చుట్టూ ముళ్ళ తీగె వేసి దానిపై మరతుపాకులు అమర్చుకొన్నారు.

భారత బలాలు ఆ పర్వత ప్రదేశానికి దిగువన ఉండటంతో అన్ని విధాల అసౌకర్యం తటస్థించింది. విటారుగా ఉన్న ఆ పర్వత పాదులపైకి మన సైనికులు ఎక్కవలసి వచ్చింది.

"శంఖ్" స్థావరంపై పదాతి దళాలు దాడి ప్రారంభించే ముందు మన ఫిరంగులు లగ్గి గోళాల వర్షం కురిపించాయి. పాక్ బలాలు నాలుగు మరతుపాకులు, పెక్కు తేలిక రకం మరతుపాకులను వినియోగించాయి.

ఆగస్టు 25వ తేదీ నాడు కుంభవృష్టిగా వర్షిస్తున్నందున మన దళాలు దాడిని ఒక రోజుపాటు వాయిదా వేయవలసి వచ్చింది. ఆగస్టు 26వ తేదీ రాత్రి కారు చీకటిలో భారత దళాలు శత్రు స్థావరంపై దాడి జరిపాయి. భీషణ పోరాటం మూడు గంటల సేపు కొనసాగిన అనంతరం "శంఖ్" స్థావరాన్ని మన బలాలు ఆక్రమించాయి.

పాకిస్థాన్ బలాలు పూర్తిగా అయోమయ పరిస్థితితో చిక్కుకొని తమ పక్షంలో చనిపోయినవారి దేహాలను అక్కడే వదిలి పారిపోయాయి. నిజానికైన భారత సైనికులకు అపారంగా ఆయుధాలు, మందుగుండు సామగ్రి, తుప్పక్కు, ఆహార పదార్థాలు, సిగరెట్లు, స్వాధీనమైనాయి.

ఆ సమీప భారత సైనికులు కాద—ఖలీ—గలీ మీదుగా హాజీపీర్ కనుమను చేరుకొన్నారు. ఈ తీరుగా భారత దళాలు మెరుపు దాడి జరిపి బెడారి పర్వత స్థావరాన్ని ఆక్రమించాయి. ఆ ప్రాంతంలో ఏవిధమైన వృక్షజాలం లేకపోవడం వల్ల పాక్ సైనికులు నేల మట్టానికి సైగానే కందకాలు నిర్మించుకొన్నారు. మన బలాలు భారీ తుపాకులతో కాల్పులు జరపడంతో వారి అధ్యక్షగోదుకూలిపోయి తమ జవసత్వాలకి గురి అయి, పాక్ సైనికులు తిరోగమించారు.

"శంఖ్" స్థావరం, కాద ఖలీ—గలీ ప్రాంతాల ఆక్రమణలో విజయోత్సాహంలో ఉన్న భారత బలాలు పీర్‌పాంజాల్ కనుమ ఆక్రమణ అత్యంత సులభంగానే సాధ్య

(మిగిలా 5 వ పేజీలో)

ఫైనాన్సు బిల్లు : లోక్‌సభ ఆమోదం

(1 వ పేజీ తరువాయి)

పంన ధరలు పెరుగునని ఆర్థికమంత్రి అంటున్నారు. తమ పన్నులవలన ధరలు పెరుగునని సమర్థిస్తూ, శ్రీ కృష్ణమాచారి ఆర్థిక శాస్త్రంపై ఒక గ్రంథం రాయాలి అని ఆయన పేర్కొన్నారు.

తాము విధించిన అధిక మంకాలవలన పెట్టి లాభాంతరపరిస్థితులయినా, పేర్కొన్న పక్షంలో వాటిని తగ్గించే విషయం పునరాలోచించగలమని మాత్రమే ఆర్థికమంత్రి చెప్పారు. అంతేగాని అప్పటికప్పుడు ఏమయినా సౌకర్యం కలిగించటానికి ఆయన సుతరాము అంగీకరించలేదు.

హైస్పీడ్ డీసిల్ ఆయిల్‌పన్ను, మంకం పెచ్చింపువలన రహదారులపై వరకుల రవాణాలో ధరలు ఒక టన్నుకు కిలోమీటరుకు 26 శాతంపటుకే పెరుగగలవని ఆర్థికమంత్రి అన్నారు. బస్సుచార్జీలలో యూ పెరుగుదల కిలోమీటరుకు 0.029 పైసలు వుండగలదు. రైల్వేలలో రవాణా సౌకర్యాలను ప్రజలు సక్రమంగా వినియోగించనందున, రోడ్డురవాణాపై ప్రభుత్వం కొంత కట్టుదిట్టాలు అమలుపర్చవలసిన అవసరం ఏర్పడిందనీ, ఆర్థికమంత్రి అన్నారు. భారతదేశపు వోడలు యూ సుంకాల హెచ్చింపువల్ల విదేశీ వోడలతో పోటీకడజాలవని శ్రీ రఘునాథసింగ్ చెప్పిన విషయాన్ని పరిశీలించటానికి ఆర్థికమంత్రి అంగీకరించారు.

ఏర్పాటుచేసిన సిమెంటుసంస్థ ఆంధ్రప్రదేశ్‌లో ఒక పెద్ద కర్మాగారం, ఒక చిన్న కర్మాగారం ఏర్పాటు చేయవచ్చునని భావిస్తున్నారు. పెద్ద కర్మాగారం రోజుకు 3,000 టన్నులసిమెంటు, చిన్నకర్మాగారం రోజుకు600 టన్నులసిమెంటు ఉత్పత్తి చేయగలవు.

ది బ్యాంక్ ఆఫ్ ఇండియా లిమిటెడ్
రిజిస్టర్డ్ ఆఫీసు:
70/80,మహాత్మా గాంధీ రోడ్, బొంబాయి-1

మా
విశాఖపట్నం బ్రాంచి
(థాంప్సన్ వీధి)
నేడు
(తేది 2 సెప్టెంబరు 1965 వ)
విశాలమైన కొత్త భవనము
"మాంగనీస్ హౌస్"
హార్బర్ రోడ్
విశాఖపట్నం—1
నకు మార్చుచున్నాము.
ఇప్పుడు
సేఫ్ డిపాజిట్ వాల్ట్
యేర్పాటుకూడా గలదు.
టి. డి. కన్నార్, జనరల్ మేనేజరు.

ఉపాధ్యాయుల దినము
సెప్టెంబరు 5, 1965

మీ ఉపాధ్యాయులకు మీరు ఎంతగా ఋణపడి వున్నారో గుర్తుంచుకోండి
ఉపాధ్యాయుల జాతీయ సంక్షేమ నిధికి ఉదారముగా విరాళాలివ్వండి

గంటల పంచాంగం

శ్రీ విశ్వావసునామ సం. భాద్రపద శు॥ సప్తమి 1965 సం. సెప్టెంబరు 2 గురువారం గురు॥ సప్తమి: ప. 3—55; అనూరాధ: తె. 4—32; వర్జ్యం: ఉ. 7—40 మొదలు 9—20 వరకు.

1965 సం. సెప్టెంబరు 3 శుక్రవారం శుక్ర॥ అష్ట: సా. 4—32; దుష్టా: పూర్తి. వర్జ్యం: స. 10—30 మొదలు 12—12 వరకు.



ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
పరవర యప్రియము తన మనంబునకగు దా
పొరులకు నవి సేయకునికి
పరాయణము పరమ ధర్మపథములకెల్లన్.
(మహాభారతము)

శ్రీ విశ్వావసునామసం. భాద్రపద శు॥ సప్తమి గురువారం

అంతరిక్ష యాత్రికులు

—:o:—

అమెరికా అంతరిక్ష యాత్రికులు లెఫ్టినెంట్ కర్నల్ గార్డిన్ కూపర్, లెఫ్టినెంట్ చార్లికా న్రాడ్‌లు ఎనిమిది రోజులు వ్యోమంలో సంచరించి భూమి మీదకు దిగివచ్చారు. వారి ఈ యాత్ర అనేక విధాలుగా చరిత్రాత్మకమైనది. (1) ఇప్పటి వ్యోమ యాత్రివల్ల అమెరికా రష్యాను వెనుకకు నెట్టింది. రష్యన్లు అంతరిక్షంలో 81 సార్లు బట్టిచేస్తే అమెరికన్లు ఇప్పుడు 120 సార్లు (2) అంతరిక్షంలో రెండు యాత్రలు ఏకకాలంలో కలిపి రష్యాను కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి ఈ సందర్భంలో అమెరికా ప్రయత్నించింది. ఇది బయలుదేరేదా లేదా అన్నది ప్రధానము కాదు. అందుకు దృఢ ప్రయత్నం ప్రారంభమైంది. మునుముందు జరిగే యాత్రలలో అమెరికా ఈ పాత్రను నిర్వహించవచ్చు.

అమెరికన్లు అభివర్ణించిన ఈ విజయాలు ఒక్క ఆ దేశానివే అనుకుంటే మానవుడు తన మనస్సును, బుద్ధిని, ఆలోచనా పద్ధతిని కూడా పరిమితం చేసుకున్నట్లు, ఏక దేశ స్థితిం చేసినట్లు అవుతుంది ఈ రకం విజయాలను రష్యా సాధించినా, అమెరికా సాధించినా అవి మానవుడి ఉపజ్ఞకు విజయం. ఈ ఉపజ్ఞ ఏ ఒక్క దేశం సొత్తు కాదు. అది అందరిదీను. అందువల్లనే బ్రిటిష్ ప్రధాని శ్రీ విల్సన్ అమెరికా వ్యోమ సంచారుల సంచార విజయాన్ని అభినందిస్తూ ఇలా అన్నారు: "ఇది సాంకేతిక విజ్ఞాతియొక్క విజయం మానవుడి విజ్ఞానం యొక్క విజయం."

అయితే మానవుడి విజ్ఞాన వైభవం దేశం చేతి, కాలం చేతి, పరిస్థితి చేత, జాతి ధర్మం చేత బాధితంఅవుతున్నది. ఏఅంతరిక్ష యాత్రలోనైనా అటు రష్యన్లు గాని, ఇటు అమెరికన్లు గాని మానవోపజ్ఞకి మైన ఉపకరణ విశేష సహాయంతో సంచరించారు ఆ అంతరిక్షంలో ఎల్లలు లేవు; దిగ్విభాగం లేదు. అక్కడి అంతా ఒక్కటే. అమెరికా అధ్యక్షుడు శ్రీ జాన్సన్ కూడా ఈ మాట అన్నారు. "అంతరిక్షంలో జాతి హద్దులు అంటూ వేవు జాతిబద్ధమైన ప్రభుత్వ శక్తి అంటూ లేదు. అంతరిక్షంలో యాత్ర సాగిస్తున్న వారు సర్వమానవకోటి ప్రతినిధులుగా, దూతలుగా సంచరిస్తున్నారు.

అస్సాం నాగభూమి సరిహద్దులు

ముఖ్యమంత్రుల ఒప్పందం

కోహిమా, సెప్టెంబరు 1 : అస్సాం, నాగభూమి రాష్ట్రాల మధ్యగల సరిహద్దు వివాదంపై భారతప్రభుత్వం ఒక నిర్ణయాన్ని తీసుకునేవరకు ప్రస్తుతం ఉన్న ఉమ్మడి పరిపాలనే కొనసాగించడానికి ఆ రెండు రాష్ట్రాలు అంగీకరించాయి.

అధికార ప్రతినిధి ఒకరు విన్న ఇక్కడ ఈ విషయాన్ని వెల్లడిస్తూ, అస్సాం ముఖ్యమంత్రి శ్రీ బి.పి. చాలిహా, నాగభూమి ముఖ్యమంత్రి శ్రీ పి. షిలా ఆలోచనలు ఆగస్టు 28వ తేదీన దిమాపూర్ (నాగభూమి) సమావేశంలో 1960 లో కేంద్రానికి నివేదించబడిన సరిహద్దు సమస్యను గురించి చర్చించారని చెప్పారు.

తుది నిర్ణయం జరిగే లోపుగా, వివాదాస్పద ప్రాంతంలో ఇదివరకే స్థిరనివాసములు ఏర్పరచుకున్న అక్రమ అక్రమణదారులను తొలగించివేయరాదని ముఖ్యమంత్రులు అంగీకరించినట్లు తెలుస్తున్నది.

ప్రజాస్వామ్యము - సమర్థమైన ప్రణాళికా పద్ధతి-6

స్వేచ్ఛా వాతావరణంలో, సమర్థంగా నిర్దిష్టమైన అభివృద్ధిని సాధించడం ఎట్లా గలుగుతుంది? ఇక్కడ ప్రశ్న.ఈ ప్రశ్నను 50 60 సంవత్సరాల క్రిందట గనుక వేసి ఉంటే, అందుకు ఇది సమాధానంగా ఉండేది. 'ధరల పద్ధతి' అంటూ ఒకటి ఉంది. దాని పనిని దానిని చేయనీయండి. ఈ పద్ధతిలో అన్నీ కలిసి వస్తాయి. వాడకం దార్లు ఇష్టాలు ఏమిటో అవే తీరుతాయి. ఉత్పత్తి దారులకూ బ్రహ్మాండమైన ప్రోత్సాహం లభ్యం అవుతుంది. ఇష్టం లేని పోటీకి చోటు లేకుండా పోదు. దానికి చోటు ఉంటుంది. లాభార్జనకు ఎడము ఉంటుంది. సామర్థ్యం చూపకపోతే లాభాలు సున్నా. ద్రవ్యధారాలను సరిగ్గా ఉపయోగించకపోతే ఏమీ జరగదు. ఇవి అన్నీ ఇందులో కలిసి వస్తాయి. ద్రవ్యధారాలను పరమ ప్రయోజనకరంగా వినియోగించడం, లాభాలను లర్జించడం— అన్నీ ఇందులో ఒనగూడి వస్తాయి.

ఇందులో ఇంతకంటే ఇంకో గొప్ప విశేషం ఉంది. ఇందులో రాజకీయమైన అధికారము, ఆర్థికమైన శక్తి, బలము విస్మరంగా విభక్తం చెంది ఉంటాయి. అందుకు ఇందులో పెద్ద అవకాశం ఉంది. ఆర్థికరీతి లిబర లిజంను (మితవాదాన్ని)

డా॥ ఎఫ్. ఏ. మెహతా

ప్రవంచించిన అది పురుషులు ఈ 'ధరల పద్ధతి' ఆర్థిక విధానం "సమాజ శ్రేయస్సు"ను విస్తరించేందుకు అని అన్నామనుకోండి, వారే గనుక ఉండి యీ మాటను వింటే, వారికి అది పిడుగు పాటుగా ఉంటుంది. 'ధరల పద్ధతి' ఆర్థిక విధానం వల్ల జరగనిది, సాధింప బడనిది ప్రణాళిక పద్ధతి వల్ల జరుగుతుందని, సాధింపబడుతుందని ఇప్పటివారు అంటున్నారు. "సమాజ శ్రేయస్సు" ఒక్క ప్రణాళిక పద్ధతిలోనే సాధ్యం అంటున్నారు. సమాజ శ్రేయస్సుకు యీ ప్రణాళిక పద్ధతి ఒక్కటే పెద్ద పీట వేస్తున్నదంటున్నారు. కాని 'ధరల పద్ధతి'లో ఇది అంతులేదా ? ఉంది. 'ధరల పద్ధతి' ఆర్థిక పద్ధతిలో 'సమాజశ్రేయం' ఒక్కటే గాక, రాజకీయమైన విశేంద్రీకరణము సాధ్యమై వస్తుంది. పైగా ఆర్థిక అభివృద్ధి సాధనా సామర్థ్యం సరియైనగా ఉంటుంది. ఈ అన్నిరకాల సమన్వయము గూడా ఈ పద్ధతిలోనే సాధ్యం.

అయితే ఈ పద్ధతి అమలు జరిగిన దేశాలు ఉన్నాయి గదా, అక్కడ లక్ష్యాలను అన్నింటిని అది సాధించిందా అంటారు ? అయితే ప్రపంచంలో మానవోపజ్ఞాశాస్త్ర సిద్ధాంతాలు, పద్ధతులు అనేకం ఉన్నాయి. అవి అన్నీ పెట్టుకున్న లక్ష్యాలను సాధించాయా ? ప్రణాళిక పద్ధతే ఉంది, దాని లక్ష్యాలు దానికి ఉన్నాయి. అవి అన్నీ సాధింపబడినాయా ? ఇక్కడ ఇంకో విషయాన్ని గూడా ఆలోచించవలసి ఉంది. నిజానికి ప్రణాళిక పద్ధతియున్నూ 'ధరల పద్ధతి'యున్నూ పరస్పర విరుద్ధాలా ? ఒకదానితో ఒకటికి సంబంధం లేదా ? గరిష్టమైన సామర్థ్యానికి గరిష్టమైన వ్యక్తి స్వేచ్ఛకు సమన్వయాన్ని కుదుర్చడం కోసం ఈ అభివృద్ధి చెందుతున్న దేశాలు ప్రణాళిక పద్ధతిని, 'ధరల పద్ధతి'ని సమన్వయం చేయడానికి ప్రయత్నం చేయడంలో దోషం ఏమైనా ఉన్నదా ? అట్లు చేసినట్లయితే ఒక పద్ధతి దోషాలపై ఇంకో పద్ధతి అంకుశంగా ఒకదాని అభ్యుదయానికి ఇంకొకటి తోడు కావడం కూడా జరుగుతుంది.

అయితే యీ ప్రణాళిక పద్ధతులలో బహుభంగులుదిన్నాయి.ఒకటి టోటలిటారియం ప్లానింగు. ఈ రకం ప్లానింగుకు ధరల పద్ధతితో విరోధం. ఈ రెండూ ఒక్కగూడిలో నడవవు. ఇట్లాగే అవలేని ధరల పద్ధతి అంటూ గూడా ఉంది. దానికి ప్రజాస్వామ్యపు ప్రణాళిక పద్ధతికి లంగరు కుదరదు.

ఈ రెండు పద్ధతులు అతిథోరణికి చెందినవి. ఈ రెండు ధోరణులు నడిచి దేశంలో ఇతర రకాలైన ప్లానింగులు అనేకం ఉన్నాయి.

బ్రిటన్ ఉంది. ఫ్రాన్సు ఉంది. జపాను ఉంది. ఈ దేశాలలో కూడా ప్లానింగు అంటూ ఉంది. ప్రణాళిక పద్ధతి అంటూ ఉంది. కమ్యూనిస్టు దేశాలలో కూడా యీ పద్ధతి వీరిలో మొదటిది ప్రజాస్వామ్యపు ఆదర్శాలతో ముడి పెట్టుకొన్నటువంటిది. రెండవ శాఖకు చెందినవి టోటిలిటారియన్ పద్ధతులు, అవగా నియంతృత్వ ధోరణులు ప్రాతిపదికగా గలవి.

మరికొన్ని ప్రణాళిక పద్ధతులు కూడా ఉన్నాయి. ఇవి ధరల పద్ధతిని కాదంటాయి. ప్రతి ఒక్క దశలోను కంట్రోళ్లు మీద ఆధారపడుతూ ఉంటాయి. ఆ కంట్రోళ్లు కూడా ఒక్క విధంగా ఉండవు.

ఇవిగాక, ఇంకో రకం ప్లానింగు ఉంది. అందులో "ధరల పద్ధతి"కి గలికట్టే విధంగా ప్రణాళికా రచనం సాగుతుంది. అందుకు అనువైన పరిస్థితుల కల్పన మీదనే ఇందులో ఆధారపడటం జరుగుతుంది.

ఇంకో పద్ధతి ప్లానింగులో,— ఒకవేళ కంట్రోళ్ల మీద ఆధారపడవలసిన అవసరమే ఏర్పడింది అనుకోండి— అప్పుడు కూడా— ఉదారమైన, బరువు, భారము కాని కంట్రోళ్ల మీదనే ఆధారపడటం అంటూ జరుగుతున్నది. ఈ కంట్రోళ్లు ఆర్థిక వ్యవస్థ విస్తృతికి విస్తరణకు తోడు పడేదిగా ఉంటాయి. అంతే కాక యీ కంట్రోళ్లు తాత్కాలికమైనవి, పరిస్థితులు చక్కబడగానే తొలగింప వలసినవి అన్న గ్రహింపు, పద్ధతి అక్కడ ఉంటుంది.

మరో పద్ధతి ప్లానింగు ఉంది. అందులో ఈ కంట్రోళ్లు నిత్యాయి, నిర్బంధ నియమిత లక్షణం కలవి. శిక్షణను పెళుసు పద్ధతిని అవలంబిస్తాయి. వాటికి అంటు ఉండదు. నిరంతరం విరుపు లేకుండా పెరిగి పోతూ ఉంటాయి.

ఇక్కడ ఇంకో పద్ధతి ప్లానింగును గురించి కూడా పేర్కొనవలసి ఉంది. ఇది విశిష్టమైంది. జనంలో నిభృతమై ఉన్న సర్వశక్తి సంపత్తులు జలలవలె పైకి ఉబికి వచ్చేట్లు లక్ష్యం కుదుర్చుకొని అవి సత్కృతికుల్యల్లో ప్రవహించి సర్వ ఆర్థిక మార్గణంలోను అధిక సంపద లభివృద్ధి పంటలను పండించగల విధంగా ఈ రకం ప్రణాళిక రచన కలాపం సాగుతుంది. అచరింపబడుతుంది. వ్యక్తులుగాని, ప్రైవేటు గ్రూపులు ఎట్టి సేవ చేసినా ఇందులో ఆ సేవ పట్టిన పాటు. పట్టిన పనీరుదముం ఉండదు. ప్రతిఫలము ఉంటుంది. గౌరవము ఉంటుంది. ఆ ప్రజలకు తెచ్చిన సౌభాగ్య సంపత్తి ఒక్కటే యీ ప్రణాళిక యొక్క ప్రత్యక్షానికి నిదర్శనం. దాని విజయానికి గుర్తు. ఆ ప్రణాళిక అవునాములకు, జయాపజయాలకు అది మదింపు పద్ధతి, ప్రమాణము.

ఇంకో పద్ధతి ప్రణాళిక కూడా ఉంది. ఇందులో ఉద్యోగి వర్గంలోనికుబడి, జనం మీద వారి లయిత్యం, జనోత్సాహానికి కత్తికోత లది, ఇందులో ఆ ఉత్సాహం ప్రతిదశలోను దండెంకు జడుపూ ఉంటుంది. కష్టపడి ఏది చేసినా పెన్సు ఉండదు, కడుపు కట్టుకొని అభివృద్ధి కోసం అర్థాన్ని సమకూర్చి ఇస్తే తృప్తి ఉండదు. ఈ పద్ధతి ప్రణాళిక యొక్క జయాపజయాలకు గుర్తు ఇది. ప్రభుత్వ రంగం అన్నది ఒకటే ఏర్పడి, అది లక్ష్యాన రంగాలన్నా ఎంత ఇదిగా అభివృద్ధి చెందుతున్నది, ప్రజక్తి చెందుతున్నది అన్నదే ఇక్కడ ప్రమాణ పద్ధతి.

స్వర్ణకారులకు తోడ్పడేందుకు కేంద్రప్రభుత్వ సమగ్ర పథకం

రాజ్యసభలో ఆర్థికశాఖ సహాయమంత్రి వెల్లడి: స్వర్ణనియంత్రణ బిల్లుపై నిశిత విమర్శలు

న్యూఢిల్లీ, ఆగస్టు 30 :

నిరుద్యోగులైన స్వర్ణకారులకు తోడ్పడేందుకు ప్రభుత్వం ఒక సమగ్రమైన పథకాన్ని రూపొందించిందని కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి శ్రీ బి. ఆర్. భగత్ నేడు రాజ్యసభలో తెలియజేశారు.

స్వర్ణకారులు, వారి పిల్లలు ప్రత్యామ్నాయ వృత్తులను స్వీకరించ గలిగేందుకు, ఈ పథకం విద్య విషయకమైన సహాయం, సాంకేతిక శిక్షణ సదుపాయాలు కల్పించిందని కూడా ఆయన చెప్పారు.

1964 స్వర్ణ (నియంత్రణ) బిల్లును సభవారి పరిశీలనకు ప్రతిపాదిస్తూ శ్రీ భగత్ ఈ వివరాలు తెల్పారు. స్వర్ణకారులకు పునరావాసం కల్పించే నిమిత్తం, రాష్ట్ర ప్రభుత్వాల వద్దనే ఋణాలు అభ్యంచేందుకు ప్రభుత్వం అప్పుడే రు. 9 కోట్లు మంజూరు చేసిందనీ, ఈ నరికి 79 వేలమంది స్వర్ణకారులకు పునరావాసం కల్పించటం జరిగిందనీ శ్రీ భగత్ వివరించారు. స్వర్ణకారులకు ఇతోధికంగా ప్రత్యామ్నాయ పనులు చూపిన మీదట, స్వర్ణ నియంత్రణ ఉత్తర్వు మరింత కట్టుదిట్టంగా అమలు కాగలదని ఆయన చెప్పారు.

ప్రస్తుత బిల్లులోని అంశాలను ఇంకా సూక్ష్మీకరించటం జరిగిందనీ, తక్షణ నివారణ విషయమై వెనుకటి బిల్లులో గల నిబంధన మినహాయించబడిందనీ సహాయమంత్రి తెల్పారు. ఒక పనివాణ్ణి జీతానికి పెట్టుకునేందుకు ప్రస్తుత బిల్లు స్వర్ణకారుణ్ణి అనుమతిస్తాయి.

అంతకు ముందు బిల్లు ప్రతిపాదనను వ్యతిరేకిస్తూ జనసంఘం సభ్యుడు శ్రీ వి. ఎం. చోర్డియా తెల్పిన అభిక్షేపణను సభ్యుడు డాక్టర్ జాకీర్ హుస్సేన్ త్రోసిపుచ్చారు.

ఈ బిల్లును అమోదించినట్లయితే ముందుందు స్వర్ణకార వృత్తిని ఎన్నుకునే అవకాశం ఎవరికీ ఉండదనీ, నిశ్చిత లేదీ నాటికి స్వర్ణకారులుగా పని చేస్తున్న వారికి మాత్రమే లైసెన్సు ఇవ్వటం జరుగుతుందనీ పేర్కొనడమే ఇందుకు కారణమనీ శ్రీ చోర్డియా వాదించారు. ఇలాంటి నిబంధన రాజ్యాంగంలోని 19 వ అధికరణం 'జ' కి విరుద్ధమని కూడా ఆయన అన్నారు.

డాక్టర్ జాకీర్ హుస్సేన్ ఈ అభిక్షేపణను ప్రత్యుత్తరమిస్తూ, అమలులో ఉన్న సంప్రదాయాన్ని అనుసరించి, తాము ఈ విషయంలో చర్యలు కల్పించుకోజాలమనీ, ఇలాంటి ప్రత్నలు చేయవలసింది మరొకచోట అనీ తెల్పారు.

శ్రీ దహ్యాభాయ్ పటేల్ (స్వతంత్ర పార్టీ) ఈ బిల్లును "ఆర్థిక సంబంధమైన గొప్ప మోసం" అని అభివర్ణిస్తూ, స్వర్ణ నియంత్రణ ఉత్తర్వును వెంటనే ఉపసంహరించాలని కోరారు. శ్రీయుతులు ఖండేకర్ (పి. ఎస్.పి.) జి. మురహరి (ఎస్. ఎస్. పి.) కూడా బిల్లును ఉపసంహరించాలని కోరారు.

వీరు, కుమారి ఇందులా నిరాంజపే నామినేటెడ్), శ్రీ జగత్ నారాయన్, స్వర్ణ నియంత్రణ ఉత్తర్వు లక్ష్యం నెరవేరలేదనీ, బంగారం దొంగరవాణాను నిరోధించడానికిగాని, బంగారం ధరను, ఆభరణాలమీద వ్యామోహాన్ని తగ్గించడానికిగాని అది తోడ్పడ లేదనీ విమర్శించారు.

శ్రీ ఎం. ఎం. చరియా (కాంగ్రెసు) బిల్లు లక్ష్యం పట్ల హర్షం వ్యక్తంచేశారు. అయితే దీనిలో ఉన్న నిబంధనలను పునః పరిశీలించాలని కోరారు. బ్లాక్‌మార్కెటీర్లనుంచి, మాజీ రాజులనుంచి బంగారం రాబట్టుకునేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అయన విజ్ఞప్తి చేశారు.

శ్రీమతి నందినీ శతపథి (కాంగ్రెసు) బిల్లు ఆశయంతో ఏకీభవించారు గాని, అది తన లక్ష్యాలను సాధించిందా అన్న విషయంలో సందేహం వ్యక్తం చేశారు. బంగారం అక్రమ నిల్వలను బయటపెట్టించేందుకు ప్రభుత్వం కటినమైన చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు.

శ్రీ నారాయన్ పాత్ర (కాంగ్రెసు) మాట్లాడుతూ, దీనిని కట్టుదిట్టంగా అమలు చేయటంలో ప్రభుత్వానికి లోపదవలసిందని అన్న శంకలు వారికి విజ్ఞప్తి చేశారు.

శ్రీ దేవకీనందన్ నారాయన్ (కాంగ్రెస్) ప్రసంగిస్తూ, పరిపాలకులకు విస్తృతమైన అధికారాలు ఇవ్వరాదనీ, అట్లా ఇచ్చినట్లయితే అవి అక్రమంగా వినియోగమయ్యే ప్రమాదం ఉన్నదనీ చెప్పారు.

ప్రభుత్వోద్యోగులపై అవినీతి ఫిర్యాదులు

చాలవరకు అస్పష్టం : కమిషనర్ నివేదికలో వెల్లడి

న్యూఢిల్లీ, ఆగస్టు 31 : ప్రభుత్వోద్యోగులో అవినీతి సంబంధించి తనకు అందిన ఫిర్యాదులలో చాల వరకు అస్పష్టంగాను, నిజానిజాలు తెలుసుకొనడానికి వీలు లేనివిగాను ఉన్నవని కేంద్ర నిఘా సంఘం కమిషనర్ శ్రీ నిట్టూరి శ్రీనివాసరావు తన తొలి వార్షిక నివేదికలో పేర్కొన్నారు.

ఈ నివేదికను దేశీయాంగశాఖా మంత్రి శ్రీ జి. ఎల్. నందా నిన్న లోక్ సభకు సమర్పించారు.

మొత్తం 3614 ఫిర్యాదులు రాగా అందులో 2448 ఫిర్యాదులను పరిశీలన చేయడం జరిగిందని, వాటిలో కొన్ని కమిషనర్ పరిశీలించ దగినవిగా లేకపోవడం వల్ల తగు చర్యను తీసుకొనే నిమిత్తం ఆయా మంత్రిత్వ శాఖలకు నివేదించడం జరిగిందని నివేదికలో పేర్కొన్నారు.

452 ఫిర్యాదులను పరిశీలన నిమిత్తం కేంద్ర నేర పరిశోధక శాఖకు ఆయా మంత్రిత్వ శాఖలలోని ప్రధాన నిఘా అధికారులకు కమిషనర్ పంపించారు.

కేంద్ర ప్రభుత్వోద్యోగుల ఇబ్బందులకు సంబంధించిన 1408 ఫిర్యాదులు కూడా కమిషనర్‌కు అందాయి.

అందులో 708 ఫిర్యాదులను తగు చర్యల కోసం వివిధ మంత్రిత్వ శాఖలకు నివేదించారు.

అన్ని ఉద్యమాలలోను ఆంధ్రపత్రిక ముందంజ

కాంగ్రెస్ అధ్యక్షుడు కామరాజ్ సందేశం

న్యూఢిల్లీ, ఆగస్టు 30 : వార్తాపత్రిక చరిత్రలో యాభై సంవత్సరాలు సుదీర్ఘమైన కాలమే. 'ఆంధ్రపత్రిక' అర్థశతాబ్దికైగా మనుగడ సాగిస్తుండడమనేదే దాని ప్రతిష్టకు తార్కాణం. ఆంధ్రపత్రిక భారత స్వాతంత్ర్యసమరసమయంలో ఏవిధంగాచూచినా ప్రశంసనీయమైన పాత్రను నిర్వహించడం మాత్రమేగాక, మన జాతీయోద్యమ ఉన్నతాదర్శాలకు అండగా నిలబడింది. దానితో ఆంధ్రపత్రిక మన దేశంలో పలువురి—ముఖ్యంగా ఆంధ్రప్రజల హృదయాలలో చోటుచేసుకున్నది.

"ఆంధ్రపత్రికవంటి దేశ భాష పత్రికలు మన అర్థిక స్వాతంత్ర్యోద్యమంలో నిర్వహించవలసిన ప్రధానపాత్ర ఉంది. పత్రికా స్వాతంత్ర్యం ప్రజాస్వామ్య లక్షణాలలో ఒకటి. దీనిని రాజ్యాంగంలోను పొందుపరచారు. ఇది ఎంతైనా సముచితంకాని, పత్రికలకు యీ స్వాతంత్ర్యాలకే తోడు బాధ్యతకూడ ఉంది. స్వాతంత్ర్యమంటే నిరంకుశమైన స్వేచ్ఛకాదు. స్వయం సంయమం.

"భారతాభివృద్ధికి రక్షణ అత్యవసరమైన విషయం. ప్రజాస్వామ్య సోషలిజం ఫలితాలను ప్రజలకు వారి భాషలో అర్థమయ్యేటట్లు చెప్పవలసిన అవసరము ఉంది. స్వాతంత్ర్య సమర కాలంలోలాగ, ఇప్పటిలాగ, మనం మనలో కడుబీద అయినవారికి రాజకీయ చైతన్యం కలిగించి దేశరక్షణలోను దేశాన్ని సూతన సోషలిస్టు రాజ్యాంగం నిర్మించే సవాలక్ష్యంలో పాల్గొనడంలోను ప్రోత్సాహం కలిగించాలి.

"సోషలిస్టు సమాజ స్థాపనకోసం ప్రజలు జరుపుతున్న పోరాటంలో ఆంధ్రపత్రిక ఎప్పుడు అగ్రగామిగా ఉండగలదని విశ్వసిస్తున్నాను.

(కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కె.కామరాజ్ 'ఆంధ్రపత్రిక' వ్యవస్థాపకులకు పంపిన సందేశం ఆయ్యంగా చేరినందున దీని ప్రకటించాము.)

కర్తవ్య నిర్వహణలో ప్రాణాలొడ్డిన పోలీసులు

ఎస్టేటు సుంకం రద్దు వచ్చే ఫైనాన్స్ బిల్లులో ఏర్పాటు

హైదరాబాద్, సెప్టెంబర్ 1 : శత్రువులను, సమాజ వ్యతిరేక శక్తులను ఎదుర్కొనటంలో ప్రాణాలర్పించిన పోలీసు వారి కుటుంబాలకు ఎస్టేటు సుంకం విధింపు నుంచి మినహాయింపు నివ్వటానికి, వచ్చే ఫైనాన్స్‌బిల్లులో ఏర్పాటు చేయ గలమని కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి నిన్న లోక్ సభలో ప్రకటించారు.

ఆర్థిక మంత్రి ప్రకటనకు విశ్వులు హర్షధ్వానాలు చేశారు.

అయితే బడ్జెట్ ప్రతిపాదనలపై చర్చ సందర్భంగా, ఎస్టేట్ సుంకం రద్దు విషయం ప్రస్తావించబడిన సందర్భాలు ఫైనాన్స్ బిల్లు, సుంకం తాలూకు ఆ ఏర్పాటుతో సంబంధం కలిగివేస్తున్న కారణంగా, విభిన్నత్రోసేసి, చర్చకు అవకాశమిచ్చిన సమయంలో ఆర్థిక మంత్రి తమ ప్రకటన చేశారు.

పాయుధ దళాల సిబ్బందికి ఎస్టేటు సుంకం మినహాయింపు యిస్తూ ఉండగా, పోలీసువారికెందుకు ఇవ్వరాదని, సవరణ ప్రతిపాదించిన శ్రీ కర్రీసింగ్ అన్నారు. సరిహద్దులలో పోలీసులు చేస్తున్న సేవ, సాయుధ గరాల సేవలన్నా ఏ మాత్రం తీసిపోవని, పోలీసుల జీవితాలు సైనికుల జీవితాలకన్నా ఏ మాత్రం తాకకదని ఆయన చెప్పారు.

శ్రీయుతులు ఎస్. దండేకర్, హనీమాదాడే, డి. సి. శర్మ ప్రభృతులు శ్రీ సింగ్ అభిప్రాయాలతో పరిపూర్ణ వ్యక్తి పరిచారు.

సవరణ ప్రతిపాదనపై తమకు సానుభూతి ఉన్నందువల్ల, సవరణ పరిగా లేకపోయినా చర్చకు అనుమతించామని సభాపతి అన్నారు.

సభ్యులందరూ ప్రతిపాదనకు అనుకూలతనే వ్యక్తపరిచారు.

సవరణను ప్రస్తుతం అమలు చేయకపోయినా రాబోవు ఫైనాన్స్ బిల్లులో పొందుపరచ గలమని ఆర్థిక మంత్రి ప్రకటించారు.

—:o:—

సానేగురూజీ కథామాల తెలుగుశాఖ ప్రారంభం

హైదరాబాద్‌లో

హైదరాబాద్, ఆగస్టు 31 : సానేగురూజీ కథామాల ఉద్యమానికిచెందిన తెలుగుశాఖను, మహారాష్ట్ర విద్యామంత్రి శ్రీ మధుకరరావు చౌదరి మొన్న యిక్కడ ప్రారంభోత్సవం చేశారు.

పిల్లలవిద్యకు సంబంధించిన ఈ ఉద్యమంలో, కథలు చెప్పటంద్వారా విద్యాబోధన జరుగుతుంది.

ప్రారంభోత్సవ సందర్భంగా పిల్లలనభ ఏర్పాటైంది. మంత్రి పిల్లలకు రామాయణంలోని ఒక కథను చెప్పారు.

ఋషి, దేశభక్తుడు, సాంఘిక కార్యకర్త, విద్యావేత్త అయిన సానేగురూజీ స్మారకంగా 1951 లో కథామాల ఉద్యమం ప్రారంభమైంది. హైదరాబాదులో 1959 లో ప్రవేశపెట్టిన ఈ ఉద్యమానికి, ప్రస్తుతం భక్కడ ఆరుశాఖలున్నాయి. శ్రీ చౌదరి ప్రారంభోత్సవం చేసినశాఖ ఏడవది.

ప్రారంభోత్సవంలో ప్రసంగించిన ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ గోపాలరావు ఎక్బోటే, సానేగురూజీకి జోహార్లర్పిస్తూ, ఆయన ప్రారంభించిన 'అంతర్ భారతి' ఉద్యమం మనలను పిలిచే విభిన్నమను నిర్మాణించటానికిఉద్దేశించబడినదన్నారు.

ఇతరభాషలలో కూడా కథామాల శాఖల ఏర్పాటు అవసరమనీ, ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఉపసభాపతి శ్రీ వాసుదేవనాయక్ నొక్కి చెప్పారు.

శ్రీ చౌదరి తమ ప్రసంగంలో ఉద్యమం, మనం కలుసుకునే సమాజం నిర్మించటానికి సహాయపడగల దన్నారు.

** దినఫలం **

సూర్యోదయ వ్యవహారాలు: సెప్టెంబరు 2 గురువారం— మధ్యాహ్నం గం. 12—22 వరకు లిది మంచిది. తరువాత మంచిది కాదు. నక్షత్రం మంచిది. 3 శుక్రవారం మంచిది కాదు.

ప్రయాణాలు: సెప్టెంబరు 2 గురువారం— మధ్యాహ్నం 12.22 వరకు లిది మంచిది. తరువాత మంచిది కాదు. నక్షత్రం మంచిది (ఆనందయోగం మంచిది.) 3 శుక్రవారం — లిది మంచిది కాదు. నక్షత్రం సామాన్యం 3 శుక్రవారం— లిది మంచిది కాదు. నక్షత్రం సామాన్యం. (చరయోగం మంచిదికాదు). (సర్వమును దుర్ముహూర్త మును గమనించవలెను.)

2.9.1965 గురువారం

[శక సం 1887 భా పదవ మాసం 12]

మేషం

వృత్తి వ్యాపారాల్లో అకస్మికంగా వ్యతిరేక పరిస్థితులు ఏర్పడతాయి. ముఖ్యమైన వ్యవహారాలు భాగస్వాముల నిర్ణయానికి వదలివేయడం మంచిది. సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం రాగల సూచనలు ఉన్నాయి. భరణి నక్షత్ర జాతకులు మిగిలిన వారికంటే జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

వృషభం

వ్యాపార విస్తరణ ప్రయత్నాలు ప్రయోజనకరంగా ఉంటాయి. వృత్తి రీత్యా చేసే ప్రయాణాలు కొంచెం శ్రమ మీద పనిస్తాయి. సాంఘిక కార్యక్రమాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. కుటుంబ సంతోషం లభిస్తుంది. కృత్తికా నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే అనుకూలంగా ఉంటుంది.

మిథునం

వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు బాగానే ఉన్నా, అకారణంగా సాటివారితో భేదాభిప్రాయాలు ఏర్పడడం వలన లోపదినం అంత సంతృప్తి కరంగా ఉండదు. ఉద్యోగంలో మెప్పుకు రాని కార్యభారాన్ని వహించవలసి వస్తుంది. ఆర్ద్రా నక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

కర్కాటకం

వ్యాపారంలో మీరు యిదివరకు చేసిన ప్రయత్నాలు యిప్పుడు కార్యరూపం ధరించగల సూచనలు ఉన్నాయి. ఆర్థిక వ్యవహారాలు సంతృప్తికరంగా ఉంటాయి. సంతానికి సౌఖ్యసంతోషాలు లభిస్తాయి. విలాస వస్తువులు కొంటారు. పుష్యమీ నక్షత్ర జాతకులకు మాత్రం అంత అనుకూలంగా ఉండదు.

సింహం

వృత్తి వ్యాపారాల్లో మీరు అనుకొనే ఒకటి జరిగేది మరొకటి కావచ్చు కాని జరిగినది కూడా మీకు అనుకూలమైనదే కావడం వలన యీ దినం సంతృప్తికరంగానే ఉంటుంది. బంధువుల వ్యవహారాల్లో మీ ప్రయత్నాలు కొంచెం శ్రమ మీద ఫలిస్తాయి. పుబ్బా నక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

కన్య

మీకు అంతగా సంబంధం లేని వ్యవహారాల్లో మీరు చిక్కుకోవడం వలన మీ స్వంత వ్యవహారాల్లో తగినంత శ్రద్ధ చూపించలేని పరిస్థితి ఏర్పడుతుంది. ప్రయాణాలు ప్రయోజనకరంగా ఉంటాయి. సహోదరులు యోగసంపన్నులైన సమయం. ఉత్తరా నక్షత్ర జాతకులు మిగిలిన వారికంటే అనుకూలంగా ఉంటుంది.

తుల

అధికారులవలన జరగవలసిన వ్యవహారాలు లక్ష్యం కావడం వలన మిగిలిన లక్ష్యక్రమాలు కూడా మార్పులు వస్తాయి. ఆర్థిక వ్యవహారాలు బాగానే ఉంటాయి. ఉద్యోగంలో మీ అభిప్రాయాలకు తగిన అవకాశాలు లభిస్తాయి. దైవ కార్యాలు నిర్వహిస్తారు. విశాఖ నక్షత్ర జాతకులు మిగిలిన వారికంటే అనుకూలంగా ఉంటుంది.

వృశ్చికం

ఇంటివద్దకు వృత్తి వ్యాపారాల్లో మీకు అందోళన కలి

పాక్ సైనికులతో పఠాన్ల తీవ్ర పోరాటం

రహదారులు, టెలిఫోన్ కేంద్రాల ధ్వంసం

సైనిక సామగ్రి, సహాయుల సాధీనం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 1 :

పాకిస్తాన్ సాయుధ దళాలతో పోరు జరుపుతున్న పఠాన్ కొండజాతులవారు ఎర్గానీ ప్రాంతంలో రహదారులను విధ్వంసం చేసినట్లు కాబూల్ రేడియో వెల్లడించింది.

వజీరిస్థాన్‌లోని గుర్వెక్ మండలం కొండజాతుల వారు ఎర్గానీలోని టెలిఫోన్ కేంద్రాన్ని కూడా ధ్వంసం చేశారు. బలూచిస్థాన్‌లో సటూన్ కొండజాతులు సమీప శత్రుబలగాలపై పంచి ఉండే ఉరిపి, పెద్ద మొత్తంలో సహాయులను, సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. సెక్కు జిల్లాలోని వారు పనిక రాకుండా చేశారు.

సటూన్ విస్ఫోటనం ఇతర కొండజాతుల ప్రాంతాలకు కూడా వ్యాపిస్తున్నదని రేడియో తెలిపింది. వజీరిస్థాన్ లోని కాహిరుమా ప్రాంతంలో సటూన్ కొండజాతులు సైనిక ఔట్‌పోస్టులపై దాడి జరిపి, సైనిక సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు.

వజీర్ కొండజాతుల నాయకుడు అబ్దుల్ జాహిద్ నాజర్ అలియాస్ ఒక ప్రకటనచేస్తూ పాకిస్తాన్ దురాక్రమణ దారులపై తమ పోరాటం తీవ్ర స్థాయికి చేరుకొన్నదని, శత్రువు విషయంలో తమ ప్రజలు ఏమాత్రం అంతస్తం చూపరని అన్నారు.

కాశ్మీర్‌లో పాక్ చర్యలు : ఘర్షణ నాయకుల ఖండన

ఆజాద్ ఘర్షణ్ (జమ్మూ—కాశ్మీర్) హుంజ్ నాయకులు నిన్న కాశ్మీర్‌లో పాకిస్తానీయుల అక్రమ ప్రవేశాన్ని తీవ్రంగా ఖండించారు. ఖాన్ అబ్దుల్ గఫార్‌ఖాన్ నాయకత్వాన గల ఘర్షణ్ ప్రజలు స్వయం నిర్ణయాధికారం హక్కు కలదని నాలు నొక్కి చెప్పారు.

"ఆజాద్ ఘర్షణ్ స్టూడెంట్స్ ఫెడరేషన్" సంస్థ ఆధ్వర్యంలో జరిగిన సభలో ప్రసంగించిన ఘర్షణ్ నాయకులందరూ, కాశ్మీర్‌లో పాక్ అక్రమ ప్రవేశం సమాజ కరమైన పరిణామాలకు దారి తీసే విషయం మని అన్నారు. భారత ప్రభుత్వం అతి క్రమణ దారులపై సర్వ శక్తులనూ ప్రయోగించుకు వారు తమ అభిప్రాయాలను తెలిపారు.

విజయవాడ వార్తలు

అబ్బీపేటలో పాల విక్రయ కేంద్రం

విజయవాడ, సెప్టెంబరు, 1 : ఈ నెల [illegible] నుంచి విజయవాడ పాలప్లాంటు వారు అబ్బీపేటలోని వెటర్నరీ ఆసుపత్రి వద్ద పాలవిక్రయ కేంద్రాన్ని ప్రారంభిస్తున్నారు. ఉదయం 5—7 గంటల మధ్య, సాయంకాలం 4—5 గంటల [illegible] పాలు అమ్ముతారు. అవసరమైన గుర్తింపు కార్డు [illegible] ఆఫీసు, కార్యాలయం నుంచి అభీమ [illegible] పాలధరను పెంచిన తరువాత 32 పైసలు పాత బస్తీలో, గాంధీ [illegible] కూడా పాల విక్రయ కేంద్రాలు [illegible] ఏర్పాట్లు జరుగుతున్నవి. [illegible] పాలు కొన దలచేవారు [illegible] మార్కెట్‌యార్డు పేటలోని స్పెషల్ [illegible] కార్యాలయం నుంచి తగిన ఏర్పాట్లు [illegible]

లారీ మూరా కార్మిక సంఘం

విజయవాడ లారీ మూరా కార్మిక సంఘ [illegible] 31న శ్రీ వాకిటి [illegible] కార్మికులు పాల్గొంటారు. 222 [illegible] పాల్గొన్నారు. వచ్చే సం [illegible] కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు: [illegible] ప్రభుగు ఉమా మహేశ్వరరావు [illegible] (ఉపాధ్యక్షులు) గంగిరెడ్డి [illegible] (కార్యదర్శి), గట్టి గొప్పుల నాగ [illegible] కాశీయ్య (సహాయ కార్యదర్శులు [illegible] కోశాధికారి) సూరపు [illegible] రెడ్డి, రెడ్డెం సుబ్బయ్య, గాడి [illegible] కొన్నయ్య, మడ్డెల ఎర్రయ్య [illegible] రెడ్డి, మడ్డెల పన్నాసి, గాలిదిన్నె [illegible] (సభ్యులు)

ఖుర్షీద్‌పై క్రమశిక్షణ చర్య:

పిసిసి కాంగ్రెస్‌కుగల అధికారం

విజయవాడ పిసిసి కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ జి. ఎస్. రాజుగారు ఒక ప్రకటనచేస్తూ కాంగ్రెసు నిబంధనావళిలో క్రమశిక్షణ భంగం (ఒకటవ మాత్రం "సి" క్లాజు ప్రకారం పిసిసి కాంగ్రెసుకు గల అధికారాన్ని పురస్కరించుకొని వ.పిసిసి వైస్ చైర్మన్ శ్రీ ఖుర్షీద్‌పై క్రమశిక్షణ చర్యను గైకొన్నట్లు వివరించారు. కమ్యూనిస్టు అధ్యర్థుల గల యువజన మహాసభ అధ్యక్ష పంథాధ్యక్షులుగా శ్రీ ఖుర్షీద్ వ్యవహరించారని, ఇందుకు గాను లఘుపాటి క్రమశిక్షణ చర్య తీసుకోవాలని కాంగ్రెస్ మునిసిపల్ కౌన్సిలర్లు, ఎంపి కాంగ్రెస్‌ను కోరుతూ నివేదిక ఇచ్చారని, కాంగ్రెస్ నిబంధనావళిలోని రెండవ మాత్రం ప్రకారం పాటించవలసిన విధులన్నీ పాటించిన తర్వాతనే శ్రీ ఖుర్షీద్‌పై తగు చర్య తీసుకున్నామన్నారు. పిసిసి కాంగ్రెసు చేసిన తీర్మానాన్ని పత్రికా ప్రకటన ద్వారా ధిక్కరించి కాంగ్రెసు నియమావళిలోని 8వ మాత్రం ప్రకారం అప్పీలు అవకాశాన్ని కూడా శ్రీ ఖుర్షీద్ కోల్పోయారని శ్రీ రాజు తన ప్రకటనలో వివరించారు.

వర్తక సంఘం నివేదిక

విజయవాడ, కాఫీ—రిమైల్—తిరిగి లండన్ జనరల్ మర్చంట్స్ సంఘం వారు విజయవాడ వర్తక ప్రచారోద్యోగాలకు [illegible] పట్టణపు కిరుగురిని ఆహ్వానించి [illegible] పట్టణం నిలువరో తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించారు. ఒక నివేదికను సమర్పించారు. ఆహార ఫుడ్ స్టాఫ్స్ సరఫరాలు, ఆగ్రిబార్కులు మొదలు పలువురు వర్తకులు ఏర్పాట్లు కోరారు. దీనికి ఉన్నత ఎగుమతులకు ఆరోగ్య శాఖ టైటిల్స్ తారికి వాగ్దానం చేశారు.

శివరామకృష్ణ క్షేత్రం

స్థానిక ప్రముఖులు మంచిర్ల [illegible] ఒక్కరు నిజయవాడ [illegible] మంత్రి శ్రీ వి. ఎ. నరసింహారావు [illegible] విజయవాడలో [illegible] నిర్మాణం [illegible] ఇచ్చారని, కార్మిక [illegible] నిబంధనావళి లోని 6వ మాత్రం ప్రకారం పాటించవలసిన విధులన్నీ పాటించిన తర్వాతనే శ్రీ ఖుర్షీద్‌పై తగు చర్య తీసుకున్నామన్నారు. పిసిసి కాంగ్రెసు చేసిన తీర్మానాన్ని పత్రికా ప్రకటన ద్వారా ధిక్కరించి కాంగ్రెసు నియమావళిలోని 8వ మాత్రం ప్రకారం అప్పీలు అవకాశాన్ని కూడా శ్రీ ఖుర్షీద్ కోల్పోయారని శ్రీ రాజు తన ప్రకటనలో వివరించారు.



రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ ఆగస్టు 28వ తేదీన ఢిల్లీలోని విజ్ఞాన భవనంలో గాంధీ శతజయంత్యుత్సవ సంఘం సమావేశంలో ప్రసంగించారు. ఉపాధ్యక్షుడు శ్రీ డాక్టర్ జాకీర్ హుసేన్, విద్యాశాఖామంత్రి శ్రీ ఎం. సి. చాగ్లా ఈ సమావేశంలో పాల్గొన్నారు.

ప్రాక్పశ్చిమ ఆదర్శాల సమన్వయ సాధన

ఆధ్యాత్మిక, భౌతిక వికాసానికి అవసరమని

వర్ధమాన రాజ్యాలకు జయప్రకాశ్ ఉద్బోధ

మనీలా, సెప్టెంబర్ 1—ఆధ్యాత్మికం భవుతికంగా సమాజపు, సమాజపు మరీతి అభివృద్ధి చెందడానికి దోహదం [illegible] సత్ప్రవృత్తులను ప్రాక్పశ్చిమ దేశాలనుండి గమనించి అవగాహన చెసుకోవలసిందిగా వర్ధమాన రాజ్యాలు సర్వోదయ నాయకుడు [illegible] ప్రకాశ్ నారాయణ నిన్న ఇక్కడ విజ్ఞప్తి చేశారు.

"ఆధునిక భారత దేశంలో ప్రజా చైతన్యాన్ని నిర్మాణాత్మక సభలో పాదుకొల్పే నిమిత్తం చేసిన "సేవకుగాను" తనకు మాగసాసే అవార్డు ప్రదానం చేసిన సందర్భంలో "ఎనసమాజానికి పురోగమనం" అనే విషయంపై ప్రసంగిస్తూ శ్రీ జయ ప్రకాశ్ పై విధంగా అన్నారు.

శ్రీ జయప్రకాశ్ తమ ప్రసంగంలో ఇంతా ఇలా అన్నారు :—

ఆసియా, ఆఫ్రికా, దక్షిణ అమెరికాలో ఇటీవలనే స్వాతంత్ర్యం పొందిన దేశాలన్నీ ఏటు పాలనల్లో కుంటుపడి తమ జాతీయాభివృద్ధిని కొనసాగించుకొని పురోగామి రాజ్యాలతో సమాన స్థాయిని పొందగలంత త్వరలో సాధించడానికి కృషి చేస్తున్నాయి. ఈ కృషిలో పారిశ్రామికాభివృద్ధిని త్వరా అపార సంపదను సాధించిన పశ్చిమ రాజ్యాలే వాటికి ఆదర్శప్రాయంగా కనిపిస్తున్నాయి. ఇంటలో పెన్న దేశాలు రష్యా, చైనాలలో ఫలప్రదమైన కమ్యూనిస్టు పద్ధతిని సమూహాగా స్వీకరించాయి.

ప్రాక్పశ్చిమ సమూహాలరెండింటిలో వర్ధమాన దేశాలు స్వీకరించ తగిన అమూల్యమైన పద్ధతు లెన్నో ఉన్నాయి.

వ్యక్తి స్వేచ్ఛ, ప్రజాప్రాతినిధ్య ప్రభుత్వం, న్యాయ పరిపాలన అనే పాశ్చాత్య ఆదర్శాలు సమాజం యొక్క రాజకీయ స్వవస్థకు నిజమైన ప్రాతిపదికనంటిని. అందుచేత వర్ధమాన రాజ్యాలు వాటిని అనుసరించాలి. అదేవిధంగా శ్రామికుని సంక్షేమానికి ప్రాధాన్యం, ఆర్థిక సమానత్వ సాధనకు బృహత్తర కృషి అనే కమ్యూనిజం అదర్శాలను కూడా స్వీకరించి వాటివల్ల ఉత్తేజం పొంది వాటిని అనుసరించాలి.

అయితే ఈ రెండు వ్యవస్థలలోను లోపాలు పుచ్చుతగిన ముఖ్య లక్షణాలు కొన్ని ఉన్నాయి. పాశ్చాత్య వ్యవస్థలోని ప్రధాన సిద్ధాంతాలైన వ్యక్తి స్వాతంత్ర్యం, పోటీ అనే వాటివల్ల బహువైపుల ఏర్పాటు ఉన్నప్పటికి గుర్తు ఉన్నతాయి. భవుతికావనరాల సంతృప్తికి మితిమీరిన ప్రాధాన్యం ఇవ్వడంవల్ల ఆ అవసరాలు ద్విగుణ పృతమై లేక అసమానతలకు దారి తీస్తున్నాయి. పాశ్చాత్య జీవితంలో స్వప్రయోజన నరత్వం, వ్యాపార దృక్పథంవల్ల మానవ క్రమం, వికాసం, వివాసం, మూలానే వాటి అంతర్బంధాలు పట్ల తగిన శ్రద్ధ చూపడం లేదు. వికరీలంగా సంపదల అభివృద్ధివల్ల, సమాజం ధ్వంసమైనది. పట్టణ, గ్రామీణ జీవనాల మధ్య అగాతం ఏర్పడింది. ప్రకృతితో మానవుడికి సంబంధం అంతరించింది. తత్ఫలితంగా మానవుడు, సమాజం అనే రెండింటి వికాసం నిర్మూలితమైనది.

ఇక కమ్యూనిస్టు వ్యవస్థ కూడా మానవ, సమాజాభివృద్ధి స్వరూపాన్ని వక్రంగానే చిత్రిస్తున్నది. మానవుని ఆధ్యాత్మికతను సమూలంగా తొలగించి, పూర్తిగా అణచివేస్తున్నది. పార్టీ, ప్రభుత్వయంత్రాలాగంలో ప్రతిబింబించే అధికారాన్ని సర్వాధ్యంగా భావించి, ప్రతి ఒక్కరిని, ప్రతి విషయాన్ని దానికి దాసోహమయ్యే విధంగా చేస్తున్నది. మానవ లక్ష్యము ఈ సమాజ మంతటినీ విస్తృత కారాగారంగా ఆ వ్యవస్థ రూపొందిస్తున్నది. అందుచేతనే వర్ధమాన దేశాలు ఈ రెండు సమూహాలను విరాకరించాలి. మానవుడు, సమాజం వికాసం పొందేందుకు దోహదమిచ్చే వాటిని మాత్రం ఆ రెండింటిలో నుంచి స్వీకరించాలి.

పంచవర్ష దేశాలలో, ప్రత్యేకించి పాశ్చాత్య రాజ్యాలలో, సైతం ఈ విషయంపై సమగ్రమైన యోచన జరుగుతుండటం, సూతన రాజ్యాలకు అమూల్యమైన ప్రయోగాలు జరుగుతుండటం హర్షదాయకం.

సాంఘిక, భవుతికశాస్త్ర పురోగతి ఫలితంగా, చరిత్రలో ప్రత్యేకమైన మానవ సమాజాలన్ని మహోజ్వల భవిష్యత్తులో భాగస్వాములయ్యే అవకాశం ఏర్పడింది.

అయితే శాస్త్ర విజ్ఞానం మహత్తరాభివృద్ధి చెందిన పాశ్చాత్య దేశాలలో సైతం సంయుక్త స్వప్రయోజనాలను, దురభిప్రాయాలను, విడనాడ నందువల్ల శాస్త్ర విజ్ఞాన సందేశం కేవలం "అరణ్య రోదనమైనది."

వర్ధమాన రాజ్యాలకు తమ ముందున్న రెండు సమానాలలో నుంచి ఉత్తమమైన అంశాలను స్వీకరించి, ఆదర్శమైన దానిని నిరాకరించే మహదవకాశం ఉన్నప్పటికీ రెండు కారణాలవల్ల అది సాధ్య పడటంలేదు.

ఈ వర్ధమాన దేశాలలో అపారమైన ప్రజానీకం, శాస్త్ర విజ్ఞాన బోధనలను, పద్ధతులను గ్రహించలేనంత విద్యాహీనులుగా ఉండటం లనేది ప్రధాన అవరోధం. ఆర్థికంగా కూడా వారెంతో వెనుకబడి పేదరికంలో ఉండటం వల్ల లబ్ధిపొందాక ముందు ఆర్థికాభివృద్ధిని సాధించాలని వారు అల్పాలు చెందడం రెండవ కారణం.

దీనిని అర్థం చేసుకోవచ్చు. అయితే మానవత, సాంఘిక విధానాన్ని సమతితో సాధించడానికి, సమ ప్రాధాన్యం ఇచ్చినందువల్ల ఆర్థికాభివృద్ధికి ఆటంకం కలుగుతుందనే విశ్వాసానికి హేతువు కనిపించడం లేదు.

ప్రాబల్యాన్ని అగ్ర రాజ్యాల మధ్య [illegible]

బోనస్ ఆర్డినెన్స్‌పై రిట్ దాఖలు

బొంబాయి, ఆగస్టు 31 :

బోనసర్డినెన్స్ రాజ్యాంగ విరుద్ధమని సవాలు చేస్తూ, బొంబాయి గాన్ కంపెనీ దాఖలు చేసిన రిట్ దరఖాస్తును, బొంబాయి హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కాంతావాలా నిన్న ఆమోదించారు

సివిల్ ప్రసీజర్ కోడ్‌లోని 27—ఎ అధికరణం ప్రకారం లఘుపాటి జనరల్‌కు నోటీసు జారీ చేయవలసిందిగా న్యాయమూర్తి ఉత్తర్వులు యిచ్చారు.

నిధి దీపాలు, గృహ, పరిశ్రమల అవసరాలకు, బొగ్గువా యువును, నగరంలో సరఫరాచేసే ఏకైక సంస్థ అయిన బొంబాయి గాస్ కంపెనీ, తన దరఖాస్తులో ఆర్డినెన్సు లోని 10, 15, 19, 32 అధికరణాలను సవాలు చేసింది.

సంస్థ లాభ పరిమితిలో నిమిత్తం లేకుండా, 4 శాతంగాని, 40 రూపాయలు గాని (రెంటి మధ్యదైనది) బోనస్‌గా ఇవ్వాలన్న ఆర్డినెన్స్‌లోని 10వ అధికరణం వల్ల, వ్యాపారం సాగించటానికి, అమ్ముతున సంపదిలో నుంచి, అమ్మగలయటానికి రాజ్యాంగ బద్ధంగా ఎట్టిన హక్కులకు విరుద్ధమైన అక్రమమైన నిర్బంధాలు విధించినట్లు కాగలదని దరఖాస్తులో పేర్కొన్నారు.

ఆర్డినెన్సు వల్ల యజమానుల హక్కులను ఉద్యోగులకు, వారివారి వ్యక్తిగత లాభాలకై బదిలీ చేయటం మాత్రమే జరుగుతుందని కంపెనీవారన్నారు.

లాటవల్ల, అంతర్గత పరిస్థితి వల్ల సెక్కు వర్ధమాన దేశాలలో అస్థిరత నెలకొన్నది. అందువల్ల భవిష్యత్తును రూపొందించేందుకు సమర్థమైన కృషి చేసే అవకాశం లేకుండా పోయింది. అట్టి అవకాశం కలిగి ఉన్న దేశాలకు సైతం స్పష్టమైన ధ్యేయం లేకుండా పోయింది.

దీని అల్పదుగున విలువల సమస్య ఉన్నది. ఉదాత్తమైన విలువల దృష్టిలో చూస్తే సమసమాజ నిర్మాణానికి ప్రజలందరిని సంఘటిత పరిచి కృషి చేయడం సాధ్య పడుతుంది.

ఈ అవకాశాన్ని తమకు ప్రదానం చేయడం ద్వారా భారత దేశం పట్ల ఫిలిప్పైన్స్ ప్రజలకు గల అదరాభిమానాలు వ్యక్త పడుతున్నాయని ఆయన అన్నారు.

సహకార చట్టానికి సవరణ అవసరం

తెనాలి సదస్సులో శ్రీ లక్ష్మణ్ సూచన

(స్వకీయ విలేఖరి) బాపట్ల, సెప్టెంబర్ 1 :

సహకార సంస్థల యజమానులు, సభ్యులు అవసరంలో ఎదుర్కొంటున్న యిబ్బందుల దృష్ట్యా సహకార చట్టానికి ఇంకా పలు సవరణలు చేయవలసివుందని హైదరాబాద్ కేంద్ర సహకార యూనియన్ అధ్యక్షుడు శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ ఇక్కడ పేర్కొన్నారు.

[illegible] సదస్సులో అధ్యక్షత వహించిన శ్రీ లక్ష్మణ్ అధ్యక్షత వహించారు. శ్రీ లక్ష్మణ్ అధ్యక్షత వహించారు. వేద నినాదానంతరం సభ ప్రారంభమయింది.

శ్రీ అంపాటి వెంకట్రామయ్య స్వాగతం పలుకుతూ శ్రీ లక్ష్మణ్ ఉత్సాహం ప్రదేశ పెట్టారు. సహకార ఉద్యమంలో సభ్యులు వెంకట్రామయ్య చేసిన సేవలను తీర్మానంలో కొనియాడారు.

అధ్యక్ష సంభాషణలు శ్రీ రెడ్డెమ్మ స్వాగతోపన్యాసమిస్తూ సమావేశానికి హాజరైన అతిథుల గుణగణాలను వివరించారు. శ్రీ రంగనాథాచార్యులు పందేశాలు చదివారు.

శ్రీ రామ వెంగళరెడ్డి ప్రసంగిస్తూ కేంద్ర భూమి తనఖా బ్యాంకు వారు చేపడుతున్న ప్రాథమిక ప్రాంత భూమి అభివృద్ధి పథకం ప్రయోజనాలను వివరించారు.

జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ మేడూరి నాగేశ్వరరావు, శ్రీ పుతుంబాక శ్రీరాములు గారలు కూడా ప్రసంగించారు. అధ్యక్ష సంఘం కార్యదర్శి శ్రీ దివి రంగనాథ చార్యులు వందన సమర్పణ చేశారు.

—o:o—

గుంటూరుజిల్లా కలెక్టర్ శ్రీ వి. శ్రీనివాసాచారి సదస్సును ప్రారంభిస్తూ రాష్ట్రానికి సెక్కు మంది సహకార ఉద్యమ ప్రముఖులను ప్రసాదించినందుకు గుంటూరు జిల్లా గర్వించాలన్నారు. జిల్లాలోని వివిధ సహకార సంఘాలు అమలు చేస్తున్న కార్యక్రమాలను శ్రీ శ్రీనివాసాచారి సంగ్రహంగా వివరించారు. రాష్ట్ర భూమి తనఖా బ్యాంకు వారు శ్రీ రామ వెంగళరెడ్డి నాయకత్వాన నాగార్జునసాగర్ ప్రాజెక్టు రైతులకు తోడ్పడేందుకు అమలు చేయబోతున్న ప్రత్యేక కార్యక్రమం గమనించ తగినదని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ జిల్లాలో 497 వేల ఎకరాల భూమి అభివృద్ధికి భూమి తనఖా బ్యాంకు 10 కోట్ల రూపాయలు అప్పుగిస్తుందని శ్రీనివాసాచారి తెల్పారు. ఉత్పత్తి మిల్లులు మొదలైనవి నెలకొల్పడానికి ప్రభుత్వం యిచ్చే సహాయాన్ని సద్వినియోగం చేసుకోవలసిందిగా కలెక్టర్ ఉద్బోధించారు.

ఈ సదస్సు సంపూర్ణంగా విజయవంతం చెందాలు, తీర్మానాలలో అంతర్గతంగా ఆంధ్ర రాష్ట్ర సహకార యూనియన్ (రాజమండ్రి) వారి అధ్యక్షులు, గుంటూరు జిల్లా సహకార కేంద్ర బ్యాంకు అధ్యక్షుడు శ్రీ కన్నెగంటి రెడ్డెమ్మ అధ్యక్షతన ఏర్పడిన ఆప్యాన సంఘం వారు ఈ సదస్సుకు నిర్వహించారు.

సర్వశ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ, కాను వెంగళరెడ్డి (ఎం. పి. రాష్ట్ర భూమి తనఖా బ్యాంకు అధ్యక్షుడు) మేడూరి నాగేశ్వరరావు (గుంటూరు జిల్లా పరిషత్తు అధ్యక్షుడు) శ్రీనివాసాచారి (కలెక్టర్) ఎం. పట్టాభిరుద్దీన్ (సహకార సంఘాల జాయింట్ రిజిస్ట్రార్) గారలను ప్రత్యేకంగా అలంకరించిన శకటంపై ఊరేగించారు.

జాతీయ పతాకం, సహకార పతాకాలను శ్రీ ఎం. నాగేశ్వరరావు ఎగుర వేశారు. శ్రీ రెడ్డెమ్మ స్వాగతం చెబుతూ శ్రీ పట్టాభిరుద్దీన్‌ను అధ్యక్షత వహించవలసిందిగా కోరారు. శ్రీ పట్టాభిరుద్దీన్ అందుకు కృతజ్ఞత తెలిపి సహకార ఉద్యమంలో శ్రీ కొండా లక్ష్మణ్‌కు గల అనుభవం దృష్ట్యా ఆయన అధ్యక్షతన ఉపన్యాసాలు ఇప్పించవలసిందిగా శ్రీ లక్ష్మణ్‌ను కోరారు. శ్రీ లక్ష్మణ్ అధ్యక్షత వహించారు.

నాగార్జున సాగర్ నిర్మాణ బాధ్యత కేంద్రం స్వీకరించడట

న్యూఢిల్లీ, ఆగస్టు 31 : నాగార్జున సాగర్ నిర్మాణ బాధ్యతను కేంద్రప్రభుత్వం స్వీకరించదని నేడు లోక్‌సభలో స్పష్టమైనది పోయింది.

లోక్‌సభలో కాంగ్రెసు సభ్యుడు శ్రీ ఎం. ఎస్. మూర్తి ప్రతిపాదనపై జరిగిన అర్ధగంటపాటు చర్చకు జవాబిస్తూ కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి సమాధానమిస్తూ నాగార్జునసాగర్ ప్రాజెక్టు ప్రధానమైన ఒక ప్రాజెక్టు. ప్రతి రాష్ట్రమూ ఏదో ఒక ప్రాజెక్టును కేంద్రం చేపట్టాలని కోరుతూ ఉన్నవి అన్నారు. నాగార్జునసాగర్ నిర్మాణం మూడవ పంచవర్ష కేంద్రం అందిస్తున్న అప్పు మూలంగానే సాగుతున్నదని, ఈ ఏడాది అదనంగా మరి 9 కోట్లు మంజూరుచేసే విషయం ఆర్థికమంత్రి పరిశీలనలో కలదన్నారు. ఏమైనప్పటికీ ఒక ప్రాజెక్టును కేంద్రం చేపట్టినంతమాత్రాన ప్రయోజనం ఏమీ ఉండదని, ఆ వ్యయం మేరకు ఇతరత్రాగా కేంద్రం చేసే సహాయంలో కోత ఉంటుందనికూడా శ్రీ భగత్ స్పష్టం చేశారు.

శ్రీ ఎం.ఎస్. మూర్తి చర్చను ప్రారంభిస్తూ నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణాన్ని కేంద్రం చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కోరుతున్నదని, రాష్ట్రంలోని నిధులన్నింటిని ప్రాజెక్టు నిర్మాణానికి మేళయించే పక్షంలో అభివృద్ధి కార్యక్రమాలు కుంటుపడే ప్రమాదం ఉన్నందున ఇలా కోరడం జరిగిందని అన్నారు. రాష్ట్రప్రభుత్వం అభ్యర్థన అసాధారణమైనదేనని, దామోదరలోయ, హిరాకుడ్ ప్రాజెక్టుల నిర్మాణాన్ని కేంద్రం స్వీకరించిన సంగతి అందరికీ తెలిసినదేనికూడా శ్రీ మూర్తి ఈ సందర్భంలో అన్నారు.

రిజిస్టర్డ్ చిత్రకూటకొండమూలిక

10—0—65 పూర్ణము వాడు పొంపాయనం (క్షీరంతో) తినుటం పెడబ్బనం, రోమ్మపడేకం, దగ్గు, పూదీరాపడకోసడం మొదలైన వివిధ రోగాలు మరగును. జాబులు ఇంగ్లీషులో వ్రాయండి.

Manager, Shri Mahatma Nagababa, Ayurvedashram, P.O. Chitrakot, U.P.

హైదరాబాద్, వరంగల్, ఏలూరు, కాకినాడ, విశాఖపట్నం, రాజమండ్రి, మచిలీపట్నం, విజయవాడ, నెల్లూరు ప్రజల పిలుపు మనసరించి పర్యటన కార్యక్రమము

మీ జ్యోతిష్యులు కవిరాజ్ పండిట్ దుర్గాదత్తశర్మ

వైద్యవాచస్పతిని సంప్రదించండి

హైదరాబాద్ : 1 సెప్టెంబర్ (సా 4.00 నుండి రా. 7.30), 2 సెప్టెంబర్ (ఉ. 7.30 నుండి మ. 1.00 మరియు సా. 4.00 నుండి రా. 7.30) తాజ్ మహల్ హోటల్, కింగ్‌కోఠీరోడ్, ఫోన్ : 35591.

వరంగల్ : 3 సెప్టెంబర్ (ఉ. 7.30 నుండి సా. 4.00) హోటల్ పటరాజ, వర్కింగ్ అండ్ లాడ్జింగ్, స్టేషన్‌రోడ్, ఫోన్ 262

ఏలూరు : 4 సెప్టెంబర్ (ఉ. 7.30 నుండి సా. 4.00) సంతమహల్ లాడ్జి, ఫోన్ : 90—ఎ.

కాకినాడ : 5 సెప్టెంబర్ (ఉ. 7.30 నుండి సా. 5.00) మోడరన్ కేఫ్‌లాడ్జి, వన్ భాయ్‌వీధి, ఫోన్: 261

విశాఖపట్నం : 6 సెప్టెంబర్ (ఉ 7.30 నుండి సా. 5.00 వరకు) హోటల్ ఊటి, దాబాగార్డెన్స్, ఫోన్ : 2331.

రాజమండ్రి : 7 సెప్టెంబర్ (ఉ. 7.30 నుండి సా. 5.00) శాంతివన్, ఫోన్ : 267.

మచిలీపట్నం : 8 సెప్టెంబర్ (ఉ. 7.30, నుండి మ. 2.00) ఇంద్రభవన్ బోర్డింగ్ ఫోన్ : 16.

విజయవాడ : 8 సెప్టెంబర్ (సా 4.00 నుండి రా. 7.30), 9 సెప్టెంబర్ (ఉ. 7.30 నుండి మ. 1.00 మరియు సా. 4.00 నుండి రా. 7.30) వెలకం హోటల్, సుమతిబిల్డింగ్, గాంధీరోడ్, ఫోన్ : 286.

గుంటూరు : 10 సెప్టెంబర్ (ఉ. 7.30 నుండి సా. 5.00) ఎడిపి శిక్షణా భవన్, స్టేషన్‌రోడ్, ఫోన్ 181.

నెల్లూరు : 11 సెప్టెంబర్ (ఉ. 7.30 నుండి సా. 5.00) హోటల్ ఆనంద్, ట్రంక్‌రోడ్, ఫోన్ : 100.

క్షణంకూడ ఆలస్యముకాకుండుటకు మీరు విమానంలో ప్రయాణం చేయుదురు.

పై కార్యక్రమము గుర్తుంచుకొని వారి గొప్ప వైద్యసలహాలను పొందండి.

* గుండెజబ్బులు * భగందరము * కీళ్ల నొప్పులు * సరము దవుర్బల్యము * మూర్ఛ * ఉబ్బసము * జీర్ణకోశ వ్యాధులు * అతి మూత్రము * మూత్రవ్యాధులు * మధుమేహములు * శ్వేతకుష్ఠు * సంజ్ఞాధ్యాధులు. ఇతర రకములైన అనేక నివారణలకు :

KALPA PHARMACY,
NAVARATNA CHOWK,
JULLUNDUR CITY
EAST PUNJAB)

KP-NP-12

అమెరికా ఆమోదిస్తే చర్చలకు అవకాశం

లార్డ్ బ్రాక్‌వే ప్రకటన

లండన్, సెప్టెంబర్ 1 :

వియత్నాం సంక్షోభం నివారణకు ఉత్తర వియత్నాం ప్రభుత్వం సూచించిన నాలుగు మౌలిక సూత్రాలను అమెరికా కనుక ఆమోదించినట్లయితే వియత్నాంపై శాంతి చర్చలకు అవకాశం ఏర్పడగలదని లేబర్ పార్టీ నాయకుడు లార్డ్ బ్రాక్‌వే నిన్న ఇక్కడ అన్నారు.

వియత్నాంలో శాంతి సాధనకు సంబంధించిన బ్రిటన్‌నుండలి లార్డ్ బ్రాక్‌వే అధ్యక్షుడుగా ఉన్నారు.

లార్డ్ బ్రాక్‌వే తన మాస్కో యాత్రను ముగించుకుని తిరిగి వచ్చిన సందర్భంగా నిన్న విలేఖరులతో మాట్లాడుతూ ఉత్తర వియత్నాం ఈ క్రింది నాలుగు మౌలిక సూత్రాలను సూచించినదని చెప్పారు.

(1) వియత్నాం స్వాతంత్ర్యం సార్వభౌమత్వం పట్ల గౌరవం, తటస్థత్వం, ప్రాదేశిక సమగ్రతల పరిరక్షణ. (2) వియత్నాం తాత్కాలికంగా విభజించబడినప్పటికీ, రెండు మండలాలు విడివి సైనిక కూటాలలో చేరకుండా ఉండేటట్లు విరమించాలి. ఆ మండలాలలోని అన్ని సైనిక స్థావరాలను, విదేశ సిబ్బందిని తమ సంహరించివేయాలి.

(3) దక్షిణ వియత్నాం వ్యవహారాలను, విదేశ జోక్యం లేకుండా, దాని ప్రజలే పరిష్కరించుకోవాలి. (4) విదేశ జోక్యం లేకుండా రెండు ప్రాంతాల ప్రజలే వియత్నాం ఏకీకరణను తాంతరమయినదిగా సాధించాలి.

ఈ సూత్రాలు మేము బ్యాంకాంలోని సంబంధిత అధికారులకు, ప్రధాన ప్రభుత్వ శాంతి సాధన అధ్యక్షులకు అందజేశాం అని లార్డ్ బ్రాక్‌వే చెప్పారు.

తనకు ఎలాగూ ఉద్యోగమేమీ లేదు కనుక నిజాయితీగా అమెరికా నేతలు మనసు మార్చుకుని వియత్నాం పూర్తిగా ఆక్రమించుకోవాలన్న విషయమై ఉత్తర వియత్నాం పట్టుబట్టడం లేదని శ్రీ బ్రాక్‌వే మాస్కోలో ఉన్నప్పుడు చేసినట్లు చెప్పబడుతున్న ప్రకటనలు నిరాధారమని ఉత్తర వియత్నాం రాయబార కార్యాలయం స్పష్టం చేసినట్లు రాయిటర్ వార్తాసంస్థ తెలియజేస్తున్నది.

హాజ్‌పీర్ కనుమ

(1వ పేజీ తరువాయి)

పడింది. పీర్ బాబా కనుమను వశ చేసుకొనే ముందు భారత దళాలు యుద్ధవిరమణ రేఖ నుంచి 14 మైళ్ళ దూరం రెండు దశలలో పురోగమించాయి. భారత బలాలు తీవ్రమైన ఇబ్బందుల నెదుర్కొన వలసి వచ్చింది. వారికిదుస్సట్టు లేవు. ఆహారం లేకుండానే పురోగమించ వలసి వచ్చింది. అయితే శత్రువులు పారిపోతూ వదలి పోయిన ఆహారాన్ని తాము భుజించడం వారికంతో సంతృప్తి నిచ్చింది. పీర్‌బాబా కనుమలోని మన బలాలకు భారత వైమానిక దళం హెలికాప్టర్లు ఆహార పదార్థాలను సరఫరా చేశాయి.

విజయోత్సవాలు జరుపుకుంటున్న మన సైనికులు నిన్న రణరంగంలో పూరీలు, మాంసం వేపుడు, కాయగూరలు, పూర గారలు, రమ్ పదార్థపానీయంతో విందారగించారు.

పీర్‌బాబా కనుమ ఆక్రమణ వల్ల పూ

వియత్నాంలో

దురాక్రమణ ప్రతిఘటనకు మరింత "తీవ్ర చర్యలు"

అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు నాసర్ ప్రకటన

మాస్కో, సెప్టెంబర్ 1 : అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు శ్రీ నాసర్ నిన్న ఇక్కడ మాట్లాడుతూ వియత్నాంలో దురాక్రమణకు స్వస్తి జరిగేదాని వీలుగా మరింత తీవ్ర చర్యలను తీసుకొనే విషయంలో ఇతరులతోకలసి తాను కృషి చేయగలనని ప్రకటించారు.

మాస్కోలో తెరవెనుక తాను జరుపుతున్న మంతనాలను గురించి అరబ్ నాయకుడు వివరాలను వెల్లడించకపోయినప్పటికి, క్రెమ్లిన్ భవనంలో జరిగిన సభతో ఆయన చేసిన ప్రసంగంలోని పై అంశాన్నిబట్టి చూడగా, వియత్నాంపై కొత్త ప్రతిపాదనను గురించి శ్రీ నాసర్ ఆలోచిస్తున్నట్లుగా ఈజిప్టు నుంచి వచ్చినవార్తలను అది ధృవపరుస్తున్నట్లు కనిపిస్తున్నది.

సోవియెట్ నాయకులు వచ్చే ఏడాది ఆరంభంలో ఈజిప్టును సందర్శించగలరని తాను భావిస్తున్నట్లుకూడా శ్రీ నాసర్ మరొక ప్రసంగంలో పేర్కొన్నారు.

సోవియెట్ కమ్యూనిస్టు పార్టీ నాయకుడు శ్రీ లియొనిడ్ బ్రెజ్నేవ్, ప్రధాన మంత్రి శ్రీ అలెక్సీకోసిగిన్, అధ్యక్షుడు అనస్తాస్ మికోయాన్‌లను దృష్టిలో పెట్టుకునే శ్రీ నాసర్ పై ప్రసంగం చేసినట్లు అభిజ్ఞ వర్గాలవారు చెప్పారు.

"ఉత్తర వియత్నాంలో దురాక్రమణను తాము ఖండించడంవల్ల వాషింగ్టన్‌లో కొన్ని వర్గాలకు అయిష్టత కలగవచ్చునని మా ప్రజలకు తెలుసు.

"అందుచేత మా ప్రజలు దురాక్రమణను ఖండించడమే కాకుండా వియత్నాంలో దురాక్రమణను ప్రతిఘటించడానికి ప్రపంచంలోని సాధ్యమైనన్ని సమర్థతర శక్తులను సమీకరించడానికి, దురాక్రమణ నిలుపుదలకు మరింత తీవ్ర చర్యలను తీసుకునే విషయంలో శత్రువులను జాగ్రత్తం చేయడానికి దీక్షగా పనిచేస్తారు." అని శ్రీ నాసర్ వ్యాఖ్యానించారు.

"మరింత శక్తులు, తీవ్ర చర్యలు" అంటే శ్రీ నాసర్ భావమేమిటో తెలియదు.

అయితే అమెరికాకు ఆమె దయో గ్రామైన శాంతి ప్రతిపాదనను శ్రీ నాసర్ చేయవున్నట్లు అర్థం పై ప్రసంగంలో మరి ఖుస్తున్నదని, దౌత్యవర్గాలవారు పేర్కొన్నారు.

నేడా—కేరో జరుగనున్న సోవియెట్, అరబ్ ప్రకటించడంతో ఈ మార్పు సంభవించింది.

రిపబ్లిక్ సంయుక్త ప్రకటనలో ఈ విషయమై మరింత వివరణ లభించవచ్చును.

—:o:—

ఆలీఘర్ యూనివర్శిటీ ఛాన్సలర్ పాక్ పర్యటన

లోక్‌సభలో ప్రస్తావన

న్యూఢిల్లీ, ఆగస్టు 31 : ఆలీఘర్ ముస్లిం విశ్వవిద్యాలయం ఛాన్సలర్ డాక్టర్ సయ్యద్దీన్ పాకిస్తాన్ వెళ్లడానికి వీసాపొందు కలదని, 1965 ఏప్రిల్ 7 వ తేదీన ఆయన పాకిస్తాన్ వెళ్లారని విదేశాంగమంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ నేడు లోక్‌సభలో శ్రీ ఎ. డి. మణి ప్రశ్నకు సమాధానంగా తెలిపారు.

ఆయన ఇంచవరకు భారతదేశం తిరిగి రాలేదని ప్రభుత్వానికి సమాచారంవల్ల తెలుస్తున్నది.

డాక్టర్ సయ్యద్దీన్, ఆయన కుటుంబ సభ్యులు కొందరు 1955, 1959 1962 లో పాకిస్తాన్ సందర్శించారు.

వీరు పాకిస్తాన్‌లో పున్న జనాబ్ మాజీ నవాబ్‌ను సన్నిహితం సమర్పించారా? అని ఒక సభ్యుడు ప్రశ్నించగా, జనాబ్ నవాబ్ గారివద్దకు వెళ్లి వినుటకు డిప్లొమాటిక్ పాస్‌పోర్టులు తమకు లేవని వారు తెలిపారు.

శ్వేతజాతీయుల పాఠశాలలలో నీగ్రోలకు ప్రవేశం

అట్లాంటా (జార్జియా), ఆగస్టు 31: జార్జియా రాష్ట్రంలోని మొట్టమొదటి శ్వేతజాతీ పాఠశాలలలో నిన్ననే మొదటి సారిగా నీగ్రోలకు ప్రవేశం కల్పించారు. కొత్తగా తరగతులు నిన్ననే ప్రారంభమైనవి. నీగ్రోలకు స్కూలు యూనిఫారాలకు ప్రభుత్వ అనుమతి లభించలేదని ప్రభుత్వం ప్రకటించడంతో ఈ మార్పు సంభవించింది.

యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు శ్రీ నాసర్ ఐదు రోజులపాటు సోవియట్ యూనియన్‌లో పర్యటించడం కోసం ఈ నెల 27 వ తేదీన మాస్కోలోని వ్నుకోవో విమానాశ్రయంలో దిగినప్పుడు నేలకొలది కార్మికులు స్వాగతమిచ్చారు.

అణ్వస్త్రీకరణం ప్రతిపాదన

భారత వ్యతిరేకత : ప్రధాని శాస్త్రి ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 31: అణ్వస్త్ర వ్యాపారాలను భారత వ్యతిరేకిస్తున్నదని ఇక మందు కూడా ఈ విధానం కొనసాగలదని ప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రి నిన్న లోక్‌సభలో పునరుద్ఘాటించారు.

శ్రీ భగవత్ఝా ఆజాద్ ప్రభృతులు అడిగిన ప్రశ్నలకు శ్రీ శాస్త్రి సమాధానమిస్తూ భారత్ వైఖరిని క్లిష్ట ప్రభుత్వానికి స్పష్టంగా తెలియజేశామని అన్నారు.

ఇండోనేసియా, పాకిస్తాన్‌లు అణుబాంబును ఉత్పత్తి చేయాలని సంకల్పించుకొన్నందువల్ల, చైనా ఇటీవల అణ్వస్త్ర పరీక్షలు జరిపినందువల్ల భారత్ తన నిర్ణయాన్ని (అణ్వస్త్రాలను ఉత్పత్తి చేయరాదని నిర్ణయం) పునఃపరిశీలించుకోవలసి గలదా అని, శ్రీ హేమ్‌బారువా ప్రభృతులు అడిగారు.

దానికి శ్రీ శాస్త్రి జవాబిస్తూ మన విధానాన్ని పునఃపరిశీలించుకోవడానికి గాని, సవరించడానికి గాని ఇది తగిన సమయమని తాను భావించడం లేదన్నారు.

—:o:—

శ్రీమతి కృపలానీపై అవిశ్వాస తీర్మానం

లక్నో, ఆగస్టు 31 : ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రిణి శ్రీమతి సుచేతా కృపలానీపై ప్రతిపక్ష నాయకుడు శ్రీ వధవ్ ప్రసాద్ త్రిపాఠి ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం నేడు విధాన సభ సెప్టెంబర్ 7 వ చర్చించడానికిగాను అంగీకరించింది.

112 మంది సభ్యులు దీనికి బలపరిచారు.

క్రీడారంగం

ఆసియా బాస్కెట్‌బాల్ పోటీలకు తొమ్మిది దేశాల జట్లు

సింగపూర్, సెప్టెంబర్ 1: అక్టోబర్ 30 వ తేదీనుంచి నవంబర్ 14 వ తేదీవరకు ఇక్కడ జరిగే ఎనిమిదవ ఆసియా బాస్కెట్‌బాల్ ఛాంపియన్‌షిప్ పోటీలలో తొమ్మిది దేశాలు పాల్గొంటున్నాయని నిన్న అధికారపూర్వకంగా ప్రకటించారు.

ఈ పోటీలో పాల్గొనేందుకు ఎంట్రీలను స్వీకరించిన గడువు ముగిసేటప్పటికి థాయిలాండ్, మలేసియా, ఫిలిప్పీన్స్, హాంగ్‌కాంగ్, సింహళం, జపాన్, కొరియా, పాకిస్తాన్, భారత్‌లు పోటీలో పాల్గొనేందుకు ఎంట్రీలు పంపాయి.

థాయిలాండ్ జట్టులో 11 మంది, మలేసియా జట్టులో 11 మంది, సింహళ జట్టులో 10 మంది, ఫిలిప్పీన్స్ జట్టులో ఏడు మంది, హాంగ్‌కాంగ్ జట్టులో నలుగురు, భారత్ జట్టులో ఎనిమిదిమంది ఆటగాండ్రు ఉంటారు. జపాన్, పాకిస్తాన్, నేపాల్‌ల నుంచి ఎంతమంది పాల్గొనేదీ ఇంకా తెలియలేదు.

థాయిలాండ్, సింహళం నుంచి జాతీయ జట్టుకూడా పాల్గొనవచ్చు. భారతదేశం ఒక జూనియర్ ఆటగాండ్ర జట్టును పంపేటట్లు చేయవచ్చునని నిర్వాహకులు చెప్పారు. అనివార్య పరిస్థితుల దృష్ట్యా బర్మా మొన్న పోటీనుంచి ఉపసంహరించుకున్నది.

బ్రిటన్‌కు చెందిన మిస్ ఉర్సులాస్మిత్, మిస్ ఆయర్‌ల్యోవ్, అమెరికాకు చెందిన జి జీహ్యాన్ లు "వాపెన్ ఈవెంట్స్"లో పాల్గొనడానికి ఆహ్వానించారు.

సెప్టెంబరు ఆయిదవ తేదీన 'డ్రా' వేస్తారు.

వర్షంవల్ల మూడవ టెస్టు డ్రా

లండన్, సెప్టెంబరు 1 : ఇక్కడ ఇంగ్లండు, దక్షిణాఫ్రికాల మధ్య జరుగుతున్న మూడవ క్రికెట్ టెస్టు నిన్న వర్షం కురియడంతో డ్రా తో ముగిసింది.

రెండవ ఇన్నింగ్స్‌లో ఇంగ్లండ్ జట్టు రోనివారంలోపే అప్రతిహతం అయింది. నాలుగు వికెట్లకే 308 పరుగులను సాధించి, అంత ఎక్కువ ఇంగ్లండుకు వోటమి తప్పదన్న అభిప్రాయాన్ని మార్చివేశారు. కిలిన్‌కార్డ్రే కెన్‌బారింగ్టన్‌లు కలసి 145 నిముషాలలో 135 పరుగులు తీశారు. ఇక 91 పరుగులు తీస్తే ఇంగ్లండుకు గెలుపు అభించి ఉండేదికాని వర్షం అంతరాయాన్ని కలుగజేయడంతో ఆట డ్రా అయింది.

ఢిల్లీలో రాజేంద్రప్రసాద్ స్మారక క్రికెట్ పోటీలు

మద్రాసు, సెప్టెంబరు 1 : ఢిల్లీ క్రికెట్ సంఘంవారు ఈ ఏడాదినుంచి ఢిల్లీలో కొత్తగా క్రికెట్ పోటీలు డాక్టర్ రాజేంద్రప్రసాద్ స్మారక పోటీల పేరుతో నిర్వహించనున్నారని భారత క్రికెట్ కంట్రోలుబోర్డు కార్యదర్శి శ్రీ శ్రీ రామన్ నిన్న ఇక్కడ ప్రకటించారు.

పోటీల నిర్వహణ సంఘానికి రాజీ క్రికెట్ ఆటగాడు లాలాఅమర్‌నాథ్ కార్యదర్శిగా వ్యవహరిస్తారు.

—:o:—

ఆంధ్రలో విద్యా శాఖ విభజన

మద్రాసులో శ్రీ బలరామరెడ్డి వివరణ

మద్రాసు, ఆగస్టు 31 : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విద్యాశాఖ డైరెక్టరేట్‌ను రెండుగా విభజించాలనే ప్రతిపాదనను పరిశీలిస్తున్నదని విద్యామంత్రి శ్రీ ఎ. బలరామరెడ్డి నేడిచ్చిన పత్రికా నివేదికలకు చెప్పారు. త్వరలోనే ఇందుకు సంబంధించిన తుదినిర్ణయం జరుగుతుందన్నారు.

ఈ ప్రతిపాదన ప్రకారం ప్రయివేటు—సెకండరీవిద్యావిభాగాలు ఒక డైరెక్టరుక్రింద, ఉన్నతవిద్య అంతా ఒక డైరెక్టరుక్రింద వుంటుంది. సాంకేతికవిద్యకు మరొక డైరెక్టరు వుంటాడు.

మంత్రి శ్రీ బలరామరెడ్డి నేడిచ్చిన మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ భక్తవత్సలంను కలుసుకొని, మద్రాసురాష్ట్రంలో అమలు జరిగిన ఈ పథక అనుభవాలను గురించి తెలుసుకున్నారు.

ఆకాశవాణిలో

చర్చిల్‌పై కార్యక్రమం ప్రసారం

రాజ్యసభలో భూపేష్‌గుప్తా

న్యూఢిల్లీ, ఆగస్టు 31 : బ్రిటిష్ విన్‌స్టన్ చర్చిల్‌కు జోహార్లు అర్పిస్తూ, ఆకాశవాణి ప్రసారం చేసిన కార్యక్రమానికి నేడు రాజ్యసభలో ప్రశ్నోత్తరాల సమయంలో కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ భూపేష్‌గుప్తా తీవ్రంగా అభ్యంతరం తెలిపారు.

"భారత్‌కు వ్యతిరేకంగా" పరిగణింపబడే వ్యక్తిని ప్రపంచానికంతటికి దాస్యవిముక్తి కలిగించినట్లు, భారత్‌కు గొప్ప మిత్రుడన్నట్లు పొగడవలసిన అవసరమేమిటని శ్రీ గుప్తా ప్రశ్నించారు.

రేడియో, సమాచారశాఖామంత్రి శ్రీమతి ఇందిరాగాంధి దీనికి సమాధానమిస్తూ, ఈ కార్యక్రమం వ్రాతప్రతి తాను చూడలేదని, అయితే చర్చిల్‌ను గురించి కార్యక్రమం ప్రసారంచేయడం మనలో విస్పష్టకలను ఋజువు చేస్తుందని అన్నారు.

చర్చిల్ మృతి ప్రపంచానికంతటికి ముఖ్ఘట్టమని, ఆయనపట్ల అంత్యక్రియలకు భారత్‌నుంచి ప్రతినిధులు హాజరైనారని ఆమె చెప్పారు.

రత్నగిరి ప్రాంతానికి అజ్ఞాత విమానం రాక

దర్యాప్తులవల్ల ధ్రువపడలేదని లోకసభలో నందా ప్రకటన: సమగ్రమైన కట్టుదిట్టాలకు హామీ

న్యూఢిల్లీ, ఆగస్టు 31 : పశ్చిమ తీరంలోని రత్నగిరి ప్రాంతం మీదుగా ఆగస్టు 17వ తేదీన గుర్తు తెలియని విమానం ఒకటి విహరించిన విషయం పై సమగ్రమైన దర్యాప్తు జరిపినందుగా ధ్రువపడలేదని శ్రీ యశ్వంత్ రావ్ చవాన్ మంత్రి శ్రీ నందా లోక్‌సభలో ప్రకటించారు.

కేంద్ర అంతరాష్ట్ర పరిశోధన సంస్థ, పౌరవిమానయాన శాఖ అధికారులు సమర్పించిన నివేదికను శ్రీ నందా పేర్కొన్నారు.

శ్రీ హేమ్ బారువా ప్రభృతులు ప్రవేశపెట్టిన సావధాన తీర్మానానికి సమాధానంగా శ్రీ నందా ఇంకా యిలా వివరించారు :

ఆ విమానం మన దేశంలో ఎక్కడా దిగినట్లు కూడా ధ్రువపడలేదు. రెడార్, టెలిఫోన్ సదుపాయాలు లేని హిమాలయాలనే ప్రదేశంలో ఒక పెడ్‌కనెక్టెడ్ జెట్ ఆ విమానాన్ని ఆ రోజు ఉదయం చూసినట్లు పేర్కొనడం జరుగింది. బొంబాయిలోని పౌర, పౌరవిమానయాన శాఖాధికారులకు ఆ రోజు రాత్రికాని ఆ సమాచారం అందలేదు.

రక్షణ మంత్రి శ్రీ చవాన్ అడుపరి మరో ప్రశ్నకు సమాధానం చెబుతూ, నిత్యము తీరంలోని రాడార్ పరికరాలు విమానాన్ని ప్రమాదాన్ని మన వైమానిక దళానికి తెలుపడానికి మాత్రమే ఉపకరిస్తాయి కాని కొద్ది ఎత్తున ఎగిరే చిన్నతరహా విమానాలు ఆచూకీని అవి తెలుపజాలవని అన్నారు.

ఈ అజ్ఞాత విమానోదంతంపై సభ్యులు ప్రశ్నలకు సమాధానాలిచ్చే నిమిత్తం సభలో ఉండ వలసిందిగా గతవారంలోనే ఇద్దరు రక్షణ శాఖల మంత్రులకు చెప్పారు.

శ్రీ నందా యింకా ఇలా వివరించారు : విమానాల రాకపోకలను గురించి కరాచీ, బహరేన్, ముద్రాసు, బొంబాయిలలో విమానయాన సమాచార కేంద్రాలలోను, మంగళూర్, గోవా, పూనా, అహమదాబాద్, జామ్‌నగర్, బరోడా విమానాశ్రయాలలోను మన పౌర విమానయాన శాఖాధికారులు దర్యాప్తులు జరిపారు.

విమానాల ద్వారా దొంగ రవాణా కార్యకలాపాలను, మన దేశ భద్రతకు ఏర్పాట్లను భంగపరచడానికి విదేశీయుల యత్నాలను అరికట్టడానికి ప్రభుత్వం సమగ్రమైన కట్టుదిట్టాలు చేసింది.

డేనియల్ వాల్కాట్ 1963 సెప్టెంబర్‌లో సఫ్దర్‌జంగ్ విమానాశ్రయం నుంచి తప్పించుకు పోవడం, ఆ పిమ్మట మురుడ్ ప్రాంతంలో దిగి తప్పించుకు పోవడం జరిగిన పిమ్మట అనుమతి లేని విమానాలు దిగడాన్ని నిరోధించేందుకు విమానాశ్రయాల భద్రత ఏర్పాట్లను మరింత కట్టుదిట్టం చేయడం జరిగింది.

ఈ విధంగా అజ్ఞాత విమానాల సాహస కృత్యాలు మన దేశ భద్రతకు భంగం కలిగించే సర్వంసహా, అందుచేత వాటిని ఎదుర్కొనడానికి స్థానిక పోలీసు అధికారులు, కస్టమ్స్, తదితర అధికారుల సహకారంతో చర్యలు గైకొనాలని రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్రం తెలియ జేసింది.

అధికారుల అనుమతి లేనిదే అట్టి విమానాలు తిరిగి వెళ్ళి పోకుండా నిరోధించేందుకు నిర్దిష్టమైన విధానాన్ని నిర్ణయించడం జరిగింది.

డేనియల్ వాల్కాట్ తప్పించుకు పోవడాన్ని నిరోధించడంలో విఫలమైన సఫ్దర్‌జంగ్ విమానాశ్రయం అధికారులపై క్రమశిక్షణ చర్యలు గైకొంటున్నారు.

భువనేశ్వర్ వద్ద దిగిన విమానం విషయం దర్యాప్తు జరిపిన కేంద్ర పౌరవిమాన శాఖ అధికారులు ఇట్టి ఉదంతాలను అదుపు చేయడానికి తగు చర్యలను సూచించారు. మురుడ్ విమానోదంతం అనంతరం ఏర్పాటైన విమానాశ్రయ భద్రతా సంఘం నివారణ పద్ధతులను సూచించింది.

అంతర్జాతీయ దుండగీండ్ర ముఠాలతో సంబంధాలు కల స్థానిక ముఠాలను ఎదుర్కొనేందుకు ప్రభుత్వం గైకొన్న చర్య లేమిటని, తీర ప్రాంతాల భద్రతా చర్యల విషయంలో దేశీయాంగ, రక్షణ శాఖల ఫైళ్లలో సమన్వయం ఉన్నదా అని శ్రీ హేమ్ బారువా ప్రశ్నించారు.

రక్షణ అనేది విడదీయడానికి వీలులేనిదని ప్రభుత్వం భావిస్తున్నదనీ, అన్ని మంత్రిత్వ శాఖలు సమన్వయకృతంగా కృషి జరుపుతున్నాయనీ, శ్రీ నందా సమాధానమిచ్చారు.

సభపతి అడిగిన ప్రశ్నకు సమాధానం చెబుతూ, గుర్తు తెలియని విమానం అక్రమ ప్రవేశం విషయం వివిధ శాఖల దర్యాప్తు వల్ల ధ్రువ పడలేదని శ్రీ నందా అన్నారు.

అన్ను 17వ కవిపించిన విమానం బంగారం కడ్డీలను పడవేసి పోయిందనే విషయం మంత్రి కాదన గలరా అని శ్రీ ద్వివేది ప్రశ్నించగా అట్టి పర్యటనేమీ లేదని శ్రీ నందా అన్నారు.

ఇట్టి సంఘటనలు పునరావృతం కాబోవని ప్రభుత్వం హామీ ఇవ్వగలదా అని శ్రీ హెచ్. వి. కామత్ ప్రశ్నించారు.

అత్యంత ప్రాధాన్యంతో ఈ కట్టుదిట్టాలను ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నదనీ, అతిక్రమణదారులను ప్రవేశించనియబోమని సభకు హామీ ఇస్తున్నానని శ్రీ నందా అన్నారు.

బంగారం నియంత్రణ బిల్లు: రాజ్యసభ ఆమోదం

న్యూఢిల్లీ, ఆగస్టు 31 : బంగారం వాడకాన్ని, బంగారంరూపంలో పుంచుకొనేమొత్తాలను అదుపుచేసే బంగారు నియంత్రణబిల్లు నేడు రాజ్యసభ ఆమోదించింది.

ఈ బిల్లును ఆదివరకే లోకసభ ఆమోదించింది.

హాకీ స్టేడియంలో 144 సెక్షన్

కార్మికుల సమ్మె

హాకీస్టేడియం, ఆగస్టు 31 : పరిశుభ్రత సభ్యులు, ప్రజల ఉపయోగం, పరిసరాలలో గుమాస్తాలను ఉద్యోగాలలోకి తీసుకోవడం ప్రయోజన నిమిత్తం 144 సెక్షన్ శ్రీనగర్ విధించారు. ఈ ఉత్తర్వు ఆగస్టు 29 నుండి అమలులో వచ్చింది.

స్థానికులు ఇంటింటికి, ఆఫీసులలో అలుగోలుగా ఉద్యోగులు పాల్గొన్న బైఠాయింపు సమ్మె ఇంకా కొనసాగుతూనే వున్నట్లు ఆరోపణలు అందుతున్నాయి.

WANTED FOR TRAINING

Rlv. Tel graph Signaller, Telegraphists గాను శిక్షణ పొందుటకు అభ్యర్థులు కావలెను. Metriculation దాని సమానమైన పరీక్షలో Pass అయి 24 సం. లోపు గలవారుమరియు Rs 1/- Money Order గాని Postal Order గాని పంపుతూ Application form, Prospectus కు వ్రాయవలెను. Scheduled కులాలు, జాతులవారికి రిజర్వేషన్ కలదు ఇవ్వ జరుగు Principal, Tele raph Training College, Rajahmaravaram (W.G. Recg. by Coml University Delhi

శ్రీ గిరిజా గైడ్
5 వ తరగతి
ఇంగ్లీష్, ఉర్దూ మరియు హిందీలో సహా అన్ని సబ్జెక్టులలో
వెల రు. 1-90

అసలైన కర్పూరము బిళ్లలు
మరియు గడ్డలుగాను
ఇప్పుడు ధారాళముగా లభించుచున్నవి
తంపర్ అండ్ అల్లైడ్ ప్రొడక్ట్స్
బొంబాయి
ఫ్యాక్టరీ కట్టర్ బక్‌గంజ్, బరేలి (ఉ.ప్ర.)

కాశ్మీరులో పాకిస్తాన్‌కు ఎట్టి న్యాయబద్ధ ప్రతిపత్తి లేనేలేదు

భారత్‌తో సమస్థాయి లేదని మండలికి లేఖలు: రష్యా, అమెరికా ప్రకటనల ప్రస్తావన

ఐక్యరాజ్య సమితి, న్యూయార్క్, ఆగస్టు 31 : కాశ్మీర్‌లో న్యాయబద్ధమైన ప్రతిపత్తివున్నట్లు, భారత్‌తో తమకూ సమస్థాయివున్నట్లు పాకిస్తాన్ చేస్తున్న వాదాన్ని భారత్ ఖండించింది.

ఈ సందర్భంగా భద్రతా మండలికి వ్రాసిన రెండు లేఖలలో కాశ్మీర్‌లోని ఏ ప్రాంతంలోను, భాగంలోను పాకిస్తాన్‌కు ఎటువంటి న్యాయబద్ధమైన ప్రతిపత్తి లేదని భారత్ ఖండితంగా చెప్పింది.

పాకిస్తాన్ వ్రాసిన లేఖలకు సమాధానంగా సమితిలోని భారత ప్రతినిధి శ్రీ జి. పార్థసారథి పై విషయాలను తెలిపారు. కాశ్మీరులో ప్రస్తుతం సాగుతున్న పోరాటానికి ఈ లేఖలకు ప్రత్యక్ష సంబంధంలేదు.

"ఆజాద్ కాశ్మీర్" ప్రభుత్వానికి న్యాయబద్ధమైన ప్రతిపత్తి సంపాదించుకోడంకోసం పాకిస్తాన్ చేస్తున్న ప్రయత్నాలను శ్రీ పార్థసారథి తన మొదటి ఉత్తరంలో ఖండించారు. సమితి సంఘం తీర్మానాలను, సమితి రికార్డులను, సాక్ ప్రతినిధి జఫ్రుల్లాఖాన్ ప్రకటనలను ఉదహరించి పాక్ వాదం నిరాధారమైనదని రుజువు సరిచారు.

మొత్తము ఐమ్ము కాశ్మీరుపై సార్వభౌమాధికారము భారత్‌కే కలదని భద్రతా మండలి సభ్యులే చేసిన ప్రకటనలను శ్రీ పార్థసారథి రెండవ ఉత్తరంలో ఉదహరించారు. భారత్‌తో పాకిస్తాన్‌ను సమకట్టు రాదన్న ప్రసంగాలనుకూడా ఉదహరించారు.

కాశ్మీరులో పాక్ సైన్యాలు ఉనికి న్యాయబద్ధమని సమితి సంఘంకాని, భద్రతా మండలికాని గుర్తించలేదని, అమెరికా, రష్యా నెదర్లాండ్, బెల్జియా, కొలంబియా, జెకోస్లావేకియాల ప్రతినిధులు చేసిన ప్రకటన భాగాలనుకూడా ఉదహరించారు.

పాకిస్తాన్ తన అక్రమ చర్యలను, భారత రాజ్యాంగ చర్యలతో పోల్చడానికి ప్రయత్నించడం భద్రతామండలి సభ్యులు కళ్లలో దుమ్ము కొట్టడమేనని శ్రీ పార్థసారథి అన్నారు.

చైనా పాకిస్తాన్ సరిహద్దు ఒడంబడికను కూడా ఆయన ఖండించారు. అది న్యాయ విరుద్ధ చర్య అని అన్నారు.

నేడే మ్యాట్నీతో
విజయవాడ — శ్రీ సరస్వతీలో
ఉత్తమ చలనచిత్రంగా రాష్ట్రపతి ప్రశంసా పత్రం పొందిన హిందీ చిత్రం!
సునీల్ దత్ నటించిన అజంతా ఆర్ట్స్‌వారి
★ యాదే (పెద్దలకు మాత్రమే) ★
కథ : పద్మశ్రీ నర్గిస్ - సంగీతం : వసంత దేశాయ్
3-9-65 నుండి మ్యాట్నీతో
గుంటూరు : శ్రీ కృష్ణా పిక్చర్ ప్యాలస్
విజయవాడ, గుంటూరులలో ప్రతిరోజూ ప్రతిఆటకు ఒకగంటకుముందుగా అడ్వాన్సుబుకింగ్ కలదు.
త్వరలో : రాజమండ్రి - నెల్లూరు - భీమవరం
—శ్రీ వెంకటరమణ రిలీజ్
NVKR'S

మీరు చూచితీరవలసిన సన్నివేశాలు — 2
లోలోపలనే అనురాగమూ, మధుర భావనలు కలబోతలాడుటాలు, ఇదిగో చూడండి! ఉత్తరాభిమన్యులు బకిని చూచి మరొకరు తమ్ముడులై పోతారు. కాని, ఆ పంగతిని వెల్లడించడం ఎలా? సమాధానం, మా దర్శకులు, కెనోరావిన్ కలిసి సృష్టించిన అద్భుతమయిన రూప కల్పనయే! —— సకుటుంబంగా నేడే చూడండి!
రాజ్యశ్రీ (పొడక్షన్స్) వీరాభిమన్యు రాజశ్రీ రిలీజ్



nted and Published for Nageswara Rao Estates (Private Ltd) by Andhra Patrika Press Gandh Nagar Vijayawada 3. Ed or Gandhi Kosuru at the phone Vijayawada 667 & 660. S. Samba Prasad.